RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 7 ఆగస్ట్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:60

## రాష్ట్ర ప్రజలకు తీపికబురు

**ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డుల పంపిణీ**
**ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డి లో ప్రారంభం**
**అదే రోజున 119 నియోజకవర్గాలలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ**
**పేద కుటుంబాల ఆహార భద్రతకు**
**తెలంగాణ ప్రభుత్వ చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం**
**-మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిది**

హైదరాబాద్, ఆగస్టు 6:అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కొత్తగా మంజూరైన లామినేటెడ్ ప్రజాపంపిణీ వ్యవస్థ (PDS) రేషన్ కార్డులను ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నుంచి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నీటిపారుదల, ఆహార & పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక మెమో జారీ చేశారు.

ఈ విషయమై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేసిన ఒక ప్రకటనలో రేషన్ కార్డుల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని తెలిపారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు.

సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయిలో ప్రారంభోత్సవం నిర్వహించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు.

స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పాలనలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# 21,000 కోట్ల రుణమాఫీతో రైతులకు భరోసా ఇచ్చాం

**అర్హులైన ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజాబలం:** పేదల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలసి ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి గుదిమల్ల వరకు రూ.5 కోట్లతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు, కామంచికల్ గ్రామం నుంచి కోయచలక వరకు రూ.2.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత 32 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 8, 10, 11, 12 వార్డుల్లో రూ.21.61 కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులను దిగ్విజయంగా పూర్తి చేశామని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాలు, కొత్త మున్సిపాలిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు.

కామంచికల్ గ్రామ అభివృద్ధికి గత 32 నెలల్లోనే రూ.5.66 కోట్లు మంజూరు చేశామని, మరో రెండు నూతన రహదారులను కూడా త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

రాజకీయాలు, కులమతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌కు మరో లక్ష కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. రాబోయే మూడు, నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లను కేటాయిస్తామని, రెండు మూడు రోజుల్లోనే నూతన మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు.

రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ఇప్పటివరకు 25 లక్షల మంది రైతులకు రూ. 21,000 కోట్ల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 6,000 చొప్పున జమ చేయడంతో పాటు, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నామన్నారు. వచ్చే ఆగస్టు 15 నుంచి నూతనంగా వృద్ధాప్య, వితంతు పెన్షన్ల పంపిణీకి శ్రీకారం చుడతామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రజాబలం

7 ఆగస్ట్ 2026 శుక్రవారం

# సచివాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





హైదరాబాద్, ఆగస్టు 6: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

# రిజర్వేషన్లు లేని సమాజం సాధ్యమా..

కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పేముందు ఆ ప్రశ్న సరైనదేనా అని అడగాలి ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రతి చర్చ ఒకే విధంగా పుట్టదు. కొన్ని చర్చలు సమాజం అవసరం వల్ల వస్తాయి. మరికొన్ని రాజకీయాల అవసరం వల్ల వస్తాయి. ఈ రెండింటి మధ్య తేడా గుర్తించకపోతే సమాధానం ఎంత సరైనదైనా అది అసలు ప్రశ్ననుంచి తప్పించుకోవచ్చు. రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చ కూడా అలాంటిదే. పైకి చూస్తే అది ఒక విధానం గురించి చర్చలా కనిపిస్తుంది. కానీ కొంచెం లోతుగా చూస్తే అది భారత ప్రజాస్వామ్యం తన గురించి తాను వేసుకోవాల్సిన ఒక పెద్ద ప్రశ్నను తాకుతుంది. అదే 'సామాజిక న్యాయం పూర్తయిందా? ఈ ప్రశ్నకు సమాధానం తెలియకుండా దాన్ని సాధించే విధానాలపై తీర్పు చెప్పడం అంటే గమ్యానికి చేరామో లేదో చూడకుండానే ప్రయాణాన్ని ఆపేయాలని నిర్ణయించడం లాంటిది. జర్మన్ తత్వవేత్త యుర్గన్ హెబెర్మాస్ ఆధునికతను ఒక అసంపూర్ణ ప్రాజెక్టు గా అభివర్ణించాడు. ఈ భావనలోని అసలు బలం ఒకే మాటలో ఉంది. అసంపూర్ణమంటే విఫలం అని కాదు. ఇంకా పూర్తి చేయాల్సిన బాధ్యత మిగిలి ఉందని అర్థం. ప్రతి అసంపూర్ణ ప్రాజెక్టుకు ముందు రెండు మార్గాలు ఉంటాయి. ఒకటి అది పూర్తి కాలేదు అని చెప్పి విఫలమైందని ప్రకటించడం. రెండోది ఎందుకు పూర్తికాలేదో అర్థం చేసుకొని దాన్ని పూర్తి చేసే బాధ్యతను స్వీకరించడం. భారత ప్రజాస్వామ్యం ముందు కూడా నేడు అదే ఎంపిక ఉంది. రిజర్వేషన్లపై చర్చ చివరికి ఆ ఎంపిక గురించే. రాజ్యాంగ నిర్మాతలు ఒక గొప్ప నైతిక సత్యాన్ని గుర్తించారు. చట్టం సమానత్వాన్ని ప్రకటించగలదు. కానీ చరిత్రను రద్దు చేయలేదు. ఎందుకంటే అసమానత అనేది కేవలం వర్తమాన సమస్య కాదు, వర్తమానంపై గతం చూపే ప్రభావం. అందుకే శతాబ్దాలుగా అవకాశాలకు దూరమైన వర్గాలకు ఇప్పటినుంచి అందరూ సమానం అని చెప్పడం న్యాయం కాదని వారు అర్థం చేసుకున్నారు అందుకే సమానత్వాన్నీ కేవలం హక్కుల భాషలోనే కాదు అవకాశాల భాషలో కూడా నిర్వచించారు. రిజర్వేషన్లు ఆ తర్కం నుంచే పుట్టాయి. అవి ప్రత్యేక హక్కులు కాదు. చరిత్ర మూసివేసిన తలుపులను ప్రజాస్వామ్యం మళ్లీ తిరిగి రాయడానికి నిర్మించిన రాజ్యాంగబద్ధ వంతెన. ప్రపంచ ప్రజాస్వామ్యాల అనుభవం కూడా ఇదే చెబుతుంది. అమెరికా బానిసత్వం తర్వాత, దక్షిణాఫ్రికా అపార్థెయిడ్ తర్వాత, బ్రెజిల్ వర్ణ అసమానతల నేపథ్యంలో, కెనడా స్థానిక ప్రజల హక్కుల విషయంలో, న్యూజిలాండ్ మావోరీ ప్రజల రాజకీయ ప్రాతినిధ్యంలో. రూపాలు,పేర్లు వేరు కావచ్చు. కానీ ప్రతి సమాజం ఒకే సత్యాన్ని ఎదుర్కొంది. చరిత్ర సృష్టించిన అసమానతులను మార్కెట్ స్వయంగా సరిచేయదు. పోటీ కూడా సరి చేయదు. అందరికీ సమాన అవకాశం అనే నినాదం ఒకటే వాటిని తొలగించదు. ప్రజాస్వామ్యం కొన్నిసార్లు చరిత్రతో వాదించాల్సి వస్తుంది. ప్రత్యేక అవకాశాల విధానాలు ఆ వాదనలో భాగం. అవి సమానత్వానికి మినహాయింపులు కాదు. సమానత్వాన్ని వాస్తవం చేయటానికి ఉపయోగపడే మార్గాలు. రిజర్వేషన్లపై ప్రతి చర్చలో 'మెరిట్' అనే పదం తప్పనిసరిగా వినిపిస్తుంది. కానీ మెరిట్ అనేది అవకాశాల నుంచి వేరు చేసుకోగలిగే గుణం అయితే సమాజం ఎప్పుడో న్యాయబద్ధమై ఉండేది.నిజానికి మెరిట్ కూడా ఒక సామాజిక నిర్మాణమే. ఒక పిల్లవాడు ఏ పాఠశాలలో చదివాడు, ఇంట్లో చదివే గది ఉందా, తల్లిదండ్రుల విద్యా స్థాయి ఏంటి, అతను ఆకలితో పాఠశాలకు వెళ్లాడా లేక ఆత్మవిశ్వాసంతో వెళ్ళాడా, కులం కారణంగా అవమానాన్ని ఎదుర్కొన్నాడా లేదా ఇవన్నీ అతని సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల ప్రతిభను మాత్రమే చూసి మెరిట్‌ను కొలవడం అంటే అవకాశాలను కనిపించినట్లు నటించడం; అసమాన ప్రారంభ రేఖలతో పందెం పెట్టి గెలిచిన వారిని ప్రతిభావంతులని ప్రకటించినట్టే. ప్రపంచానికి మరో నైతిక కొలమానం ప్రాతినిధ్యం; ప్రాతినిధ్యం రాజకీయ నినాదం కాదు. ప్రజాస్వామ్య నైతికత. న్యాయస్థానాల్లో, విశ్వవిద్యాలయాల్లో, శాసనసభల్లో, పరిపాలన వ్యవస్థలో, సమాజంలోని అన్నివర్గాలు కనిపించాలి. ఎందుకంటే రాష్ట్రం కేవలం అధికారం నిర్మాణం కాదు. సమాజం తననుతాను చూసుకునే అద్దం. ఆ అద్దంలో కొన్ని వర్గాలు మాత్రమే కనిపిస్తే మిగిలినవారికి ప్రజాస్వామ్యం ఒక వాగ్దానంగా మిగులుతుంది. అనుభవంగా మారదు. అందుకే ప్రాతినిధ్యం అనేది రాజకీయ రాయితీకాదు. ప్రజాస్వామ్య నాణ్యతకు అవసరమైన షరతు. అయితే రిజర్వేషన్ల గురించి ఏ నిర్ణయానికైనా రాకముందు ఆ షరతు నిజంగా నెరవేరిందా అనే కనీస ప్రాథమిక ప్రశ్నలనైనా మనకు మనమే వేసుకోవాలి. అది కులం మనిషి అవకాశాలను, ఆత్మగౌరవాన్ని, జీవిత గమనాన్ని, ఏమాత్రం ప్రభావితం చేయడం లేదని ధైర్యంగా ప్రకటించగలమా? పుట్టుక కాదు ప్రతిభ మాత్రమే ప్రతి వ్యక్తి భవిష్యత్తును నిర్ణయిస్తుందని నిస్సందేహంగా చెప్పగలమా? మొత్తానికి సామాజిక న్యాయం పూర్తయిందని నిజంగా చెప్పగలమా? ఈ ప్రశ్నలు దీనికైనా నిజాయితీగా 'అవును' అని చెప్పగలిగితేనే రిజర్వేషన్ల అవసరం ముగిసింది అని చెప్పవచ్చు. లేకపోతే సమస్య ఇంకా కొనసాగుతుండగానే పరిష్కారం పూర్తయిందని ప్రకటించినట్లు అవుతుంది. ఇలాంటి సమయంలోనే రిజర్వేషన్లపై చర్చ మళ్ళీ రాజకీయ కేంద్రంగా మారడం గమనించదగిన విషయం.రిజర్వేషన్లపట్ల విముఖతను వ్యక్తం చేస్తూ వచ్చిన బిజెపి రాజకీయ సైద్ధాంతిక వైఖరి నేపథ్యంలో ఈ చర్చను విశ్లేషించడం సహజమే. అయితే రాజకీయ ఉద్దేశం ఏదైనా కావచ్చు. కానీ సమాజం అడగాల్సిన ప్రశ్న మాత్రం వేరే. 'రిజర్వేషన్ల స్థానంలో సామాజిక న్యాయాన్ని మరింత సమర్థంగా సాధించే వ్యవస్థ ఏమిటి'? ఈ ప్రశ్నకు సమాధానం ఇప్పటివరకు స్పష్టంగా వినిపించలేదు. ఎందుకంటే ప్రత్యామ్నయం అనేది ఒక నినాదం కాదు. ఒక సామాజిక నిర్మాణం. కులం అవకాశాలను నిర్ణయించనీ సమాజం. అందరికీ సమాన నాణ్యతతో కూడిన విద్య. భూమి వంటి ఉత్పాదక వనరులపై న్యాయమైన ప్రాప్యత. వివక్ష లేని ఉపాధి. సంపదలో తీవ్రమైన అసమానతలు తగ్గిన ఆర్థిక వ్యవస్థ. అన్ని వర్గాలకు సహజమైన ప్రాతినిధ్యం. ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే రిజర్వేషన్లు అవసరం సహజంగానే తగ్గుతుంది. కానీ ఈ పరిస్థితులను సృష్టించకుండా రిజర్వేషన్లను మాత్రమే తొలగించడం అంటే వ్యాధిని అలాగే ఉంచి మందులు తీసేయడమే. అందుకే భారత ప్రజాస్వామ్యం ముందున్న అసలు సవాలు రిజర్వేషన్లను సమర్థించాలా, వ్యతిరేకించాలా అనేది కాదు. సమానత్వాన్ని నిరంతరం వాయిదా వేస్తున్న సామాజిక నిర్మాణాన్ని మార్చగలదా లేదా అనేదే. రిజర్వేషన్లకు ప్రత్యామ్నాయం రిజర్వేషన్లను రద్దు చేయడం కాదు. వాటి అవసరాన్ని అనవసరం చేసే వ్యవస్థను నిర్మించడం. కానీ ఆ సమాజాన్ని నిర్మించే దిశగా మనం నిజంగా ప్రయాణిస్తున్నామా? లేక రిజర్వేషన్లనే ప్రశ్నిస్తూ వాటిని అనివార్యం చేసిన సామాజిక నిర్మాణాన్ని యథాతథంగా కొనసాగిస్తున్నామా? భారత ప్రజాస్వామ్యం చివరికి సమాధానం చెప్పాల్సింది ఈ ప్రశ్నకే.

# భద్రాచలం వాజేడు రహదారికి మోక్షం కల్పించండి





**వారం రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే కాంట్రాక్టర్‌ను మార్చాలి**

**ఏపీ ఆర్అండ్‌బీ మంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి**

**100 కి.మీ. ప్రయాణానికే మూడు గంటలు.**

**ప్రజల ఆవేదనకు స్పందించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజాబలం :**భద్రాచలం నుంచి వాజేడు వరకు అధ్వాన్నంగా మారిన రహదారికి తక్షణమే మోక్షం కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్ధన్‌రెడ్డిని కోరారు. బుధవారం ఈ మార్గంలో ప్రయాణించిన సందర్భంగా రహదారి దుస్థితిని చూసిన స్థానికులు మంత్రిని అడ్డుకుని తమ సమస్యలను వివరించారు. గతంలో మీరు ఆర్అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారి నిర్మాణం జరిగిందని,

అనంతరం ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 100 కిలోమీటర్ల ప్రయాణానికే మూడు గంటల సమయం పడుతోందని, ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు.

ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు, తెలంగాణ ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రహదారి మరమ్మతులు, అభివృద్ధి పనులను అత్యవసరంగా ప్రారంభించి ప్రజల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల స్థానికులకు హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రహదారి అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించినప్పటికీ కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం ఆందోళనకరమని మంత్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభం కాకపోతే ప్రస్తుత కాంట్రాక్టర్‌ను తొలగించి, కొత్త టెండర్లు పిలిచి పనులను వేగవంతం చేయాలని కోరారు. దీనిపై మంత్రి జనార్ధన్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భద్రాచలం వాజేడు రహదారి అభివృద్ధి పనులు మొత్తం మూడు ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. భద్రాచలం నుంచి ఏటపాక వరకు ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 7.8 కిలోమీటర్ల రహదారిని రూ.3.70 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఏటపాక నుంచి చర్ల మండలంలోని సుబ్బంపేట వరకు 56.8 కిలోమీటర్ల మేర భద్రాద్రి డివిజన్ పరిధిలో రూ.67.58 కోట్లతో పనులు చేపట్టనున్నారు. సుబ్బంపేట నుంచి వాజేడు వరకు ములుగు డివిజన్ పరిధిలోని 48 కిలోమీటర్ల రహదారిని రూ.44 కోట్లతో నిర్మించనున్నారు. మొత్తం 112.6 కిలోమీటర్ల పొడవున సుమారు రూ.115.28 కోట్ల వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి కానుంది.

ఈ పనులను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ చీఫ్ ఇంజినీర్ బీవీ రావు పర్యవేక్షించనుండగా, భద్రాచలం, ములుగు ఈఈలు క్షేత్రస్థాయిలో అమలును పర్యవేక్షించనున్నారు. ముఖ్యంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులు రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్ నగర్ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్**

**జయశంకర్ ఆశయాల మార్గంలో కేసీఆర్**

**కేసీఆర్ అభివృద్ధితోనే జయశంకర్ ఆశయ సిద్ధి**

**2028 తరువాత మళ్లీ మేమే**

**జయశంకర్ ఆశయాలను సంపూర్ణం చేస్తాం**

షాద్ నగర్తెలంగాణ ఉద్యమ సాధనతో ప్రొఫెసర్ జయశంకర్ సార్ తో కలిసి పోరాడిన కేసీఆర్ అనంతరం ఆయన ఆశయాల సాధన కోసం నిరంతర కృషి చేశారని షాద్ నగర్ బీఆర్ఎస్ సీనియర్నేత కేశంపేట మాజీ ఎమ్మెల్యే వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక న్యూ సిటీ కాలనీలోని పార్క్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో చోట్ల కేసీఆర్, జయశంకర్ కలిసి ముందుకు నడిచారని గుర్తు చేశారు. షాద్ నగర్ నియోజకవర్గానికి కూడా ఉద్యమంలో భాగంగా ఈ ఇద్దరు పలుమార్లు వచ్చారని అన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ సాధన ద్వారా ఏ అభివృద్ధిని కోరుకున్నారో అలాంటి అభివృద్ధిని ముఖ్యమంత్రిగా పదేళ్లపాటు కేసీఆర్ బ్రహ్మాండంగా అందించారని అన్నారు. 2028 తర్వాత తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అప్పుడు ఆయన ఆశయాలను సంపూర్ణం చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, వ్యవసాయం, విద్యుత్, సాగునీటి సమస్యలను తీర్చడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. కేసీఆర్ తో పాటు ఉద్యమానికి వన్నెతెచ్చిన ఆచార్య జయశంకర్ సార్ ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆయన ఆశీస్సులు ఎప్పటికీ తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, యుగంధర్, కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, చిన్న యాదగిరి, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ పట్వారీ, నాయకులు నక్కల వెంకటేష్, బిక్షపతి, భాను శర్మ, నందిగామ శ్రీనివాస్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ గౌడ్, నవీన్, విష్ణు, రవీందర్, ఇర్ఫాన్, దొడ్డి రవీందర్, శేఖర్, రాఘవేందర్, గుండు అశోక్, కంది రాఘవేందర్, పవన్ సింగ్, పాండు, రామకృష్ణ రెడ్డి, వినోద్, చీపిరి సాయి, సిద్దు యాదవ్, వెంకటేష్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, శ్రీకాంత్, ప్రవీణ్, రఘు, నవీన్ గౌడ్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ప్రాణాలకు భరోసాగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ముగ్గురు బాధితులకు 7.50 లక్షల ఎల్‌ఓసీలు అందజేత

### స్వయంగా పరామర్శించి వైద్యులతో సమీక్ష ప్రత్యేక వైద్యం అందించాలని సూచన

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజాబలం:**ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన నిరుపేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామిశెట్టి నరసింహారావు, దేవుళ్ల స్వరూప, ఆవుల వెంకటరమణలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) మంజూరు అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రామిశెట్టి నరసింహారావుకు రూ.2.50 లక్షలు, దేవుళ్ల స్వరూపకు రూ.2.50 లక్షలు, ఆవుల వెంకటరమణకు రూ.2.50 లక్షల చొప్పున మొత్తం రూ.7.50 లక్షల ఎల్‌ఓసీ పత్రాలను స్వయంగా అందజేశారు.

ఎల్‌ఓసీ పత్రాలను అందించిన అనంతరం ఎమ్మెల్యే ఒక్కొక్క రోగి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులతో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి చికిత్సకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని, ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

అనంతరం నిమ్స్ ఆసుపత్రి వైద్యులను ప్రత్యేకంగా కలిసి ముగ్గురు రోగుల ఆరోగ్య పరిస్థితిపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం అందిస్తున్న చికిత్స, భవిష్యత్ వైద్య విధానం, అవసరమైన పరీక్షలు, శస్త్రచికిత్సలు, కోలుకునే అవకాశాలపై వైద్యులతో సుదీర్ఘంగా చర్చించారు. బాధితులకు ఎలాంటి లోటు లేకుండా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, అవసరమైన ప్రతి పరీక్షను సకాలంలో నిర్వహించాలని, వారి ఆరోగ్యం మెరుగుపడే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను కోరారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం ఆపివేయాల్సిన పరిస్థితి ఎన్నటికీ రాకూడదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేదలకు అవసరమైన వైద్య సహాయాన్ని ఎల్‌ఓసీ, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల ద్వారా అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడడం, వారికి మెరుగైన వైద్యం అందించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని అన్నారు. పేద కుటుంబాలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకుండా అధికారులతో పాటు ఆసుపత్రి యాజమాన్యంతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే స్వయంగా ఆసుపత్రికి వచ్చి పరామర్శించడం, ఎల్‌ఓసీలను అందజేయడం వల్ల తమకు ఎంతో ధైర్యం వచ్చిందని బాధితుల కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. క్లిష్ట సమయంలో ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య రక్షణకు కూడా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదలకు అవసరమైన వైద్య సహాయం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం.. సమరసతకు చిరునామా

- శ్రీ రామానుజుల సమానత్వ సందేశం నేటికీ సజీవం
- ముచ్చింతల్‌లో సమతా మూర్తి స్ఫూర్తి కేంద్ర సందర్శన లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా
- గవర్నర్ కు శ్రీ రామానుజాచార్యుల వారి జీవిత చరిత్ర పుస్తకాలను బహూకరించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి
- 'ఇది గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి.. సమానత్వ సారాన్ని ప్రత్యక్షంగా ఆస్వాదించాను' అని సందర్శకుల పుస్తకంలో పేర్కొన్న గవర్నర్





– ముచ్చింతల్, ఆగస్టు 6, 2026:ముచ్చింతల్‌లోని శ్రీ సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం ఆధ్యాత్మికత, సమరసత, సమానత్వ విలువలకు చిరస్థాయిగా నిలిచే దివ్యక్షేత్రమని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.

గురువారం తన సతీమణి శ్రీమతి జానకి శుక్లాతో కలిసి తొలిసారిగా సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన గవర్నర్, ఈ పుణ్యక్షేత్రం తనకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు.

బ్యాటరీ వాహనంలో స్ఫూర్తి కేంద్రాన్ని పరిశీలించిన గవర్నర్ దంపతులు, సమతామూర్తినీ దర్శించుకున్నారు.

వేద పండితులు గవర్నర్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనం అందజేశారు.

అనంతరం 216 అడుగుల ఎత్తైన శ్రీ రామానుజాచార్యుల పంచలోహ విగ్రహాన్ని దర్శించుకున్నారు.

తదనంతరం సమతా మూర్తి కేంద్రంలోని 108 దివ్యదేశాల విశిష్టతను తెలుసుకున్నారు. కేంద్ర విశేషాలను అహోబిల జీయర్ స్వామి, కృష్ణ స్వామి గవర్నర్ దంపతులకు వివరించారు. హారతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వైకుంఠనాథ భగవానుడిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

చివరగా స్వామీజీ కుటీరంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామిని గవర్నర్ దంపతులు కలిశారు. ఈ సందర్భంగా శ్రీ రామానుజాచార్యుల విశిష్ట సేవలు, విశిష్టాద్వైత తత్వం, సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం నిర్మాణ లక్ష్యం, ఇక్కడ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి జీయర్ స్వామి వివరించారు. అనంతరం గవర్నర్ దంపతులను శాలువాతో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి సత్కరించి సమతా మూర్తి ప్రతిమ, భగవత్ రామానుజ పుస్తకాన్ని , శ్రీ రామానుజచార్యుల వారి జీవిత చరిత్ర, చిత్ర కథ, సత్య సంకల్ప పుస్తకాలు సహా పలు పుస్తకాలను బహూకరించారు. ఆశీస్సులు అందజేశారు.

గవర్నర్ స్వామివారికి మెమెంటో అందించారు.

ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ, సమతా మూర్తి విగ్రహం సమరసతకు, సామాజిక సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశంలో అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక క్షేత్రాల్లో సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం ఒకటిగా నిలిచిందన్నారు.

వేదాలు బోధించిన విలువలను శ్రీ రామానుజాచార్యులు తమ జీవితంలో ఆచరించి చూపారని కొనియాడారు. వెయ్యేళ్ల క్రితమే జాతి, భాష, వర్ణ భేదాలకు అతీతంగా సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మహనీయుడని పేర్కొన్నారు. విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిచెప్పి భక్తి ఉద్యమానికి నూతన దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆధ్యాత్మిక విప్లవకారుడిగా శ్రీ రామానుజులను అభివర్ణించారు.

"దేవుడిని ఆరాధించడం, మోక్షాన్ని పొందడం ప్రతి మానవుడి హక్కు. ఆ హక్కును నిరాకరించే అధికారం ఎవరికీ లేదు. దేవుని దృష్టిలో అందరూ సమానులే" అనే శ్రీ రామానుజాచార్యుల సందేశం యుగయుగాలకు మార్గదర్శకమని గవర్నర్ అన్నారు. వ్యక్తిగత శ్రేయస్సుకంటే సమాజ శ్రేయస్సే ముఖ్యమనే ఆయన బోధనలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.

సందర్శన అనంతరం సందర్శకుల పుస్తకంలో గవర్నర్ తన అభిప్రాయాన్ని నమోదు చేశారు. "ముచ్చింతల్‌లోని సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని తొలిసారిగా సందర్శించాను. ఈ దివ్యక్షేత్రం నాకు గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. సమానత్వ సారాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం లభించింది. ఈ మహత్తర కేంద్రాన్ని నిర్మించిన స్వామీజీ, జీయర్ స్వామి, వారి బృందానికి హృదయపూర్వక అభినందనలు" అని రాసి సంతకం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో కాలేజ్ స్టూడెంట్ మృతి

సికింద్రాబాద్ రుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. లాల్ బజార్ టు డైరీ ఫారం రూట్ లో ఘటన చోటు చేసుకుంది. ఇద్దరు కాలేజ్ స్టూడెంట్స్ బైక్ పై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మరో టూ వీలర్ ను ఓవర్టేక్ చేసే ప్రయత్నంలో ప్రమాదం జరిగింది. వేగం కారణంలో అపాచీ బైకు అదుపుతప్పి ట్రాన్స్ఫారం స్తంభానికి ఢీకొంది. ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మరోకరికి తీవ్రగాయాలు కావడంతో హాస్పిటల్ కి తరలించారు. తిరుమలగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు

# భారత్, రష్యా బంధం బలోపేతం చేయాలి

దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ రష్యాతో సత్సంబంధాలు కొనసాగించి దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించారని మంత్రి సీతక్క అన్నారు. వరల్డ్ పీపుల్స్ అసెంబ్లీ హైదరాబాద్ కార్యాలయాన్ని మంత్రి సీతక్క సోమాజిగూడలోని హోటల్ కత్రియలో వర్చువ ల్గా ప్రారంభించారు. రష్యాకు, భారతదేశానికి ఉన్న బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు వరల్డ్ పీపుల్స్ అసెంబ్లీ పనిచేయాలని సూచించారు. రష్యా, భారత్ బంధం ఇప్పటిది కాదని, నెహ్రూ, ఇందిరాగాంధీ ఉన్నప్పటి నుంచీ కొనసాగుతుందని అన్నారు. మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సంస్థకు ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని తెలిపారు. సంస్థ ఇండియా హెడ్ డాక్టర్ రాయల నీతు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి చంటిపాపతో ఆస్పత్రికి వచ్చిన తల్లికి జగ్గారెడ్డి అండ

సంగారెడ్డి నాలుగు నెలల చంటి బిడ్డకు ఫిట్స్ వచ్చి చలనం లేకపోవడంతో రాత్రి ఒంటి గంటకు ఆటోలో సంగారెడ్డి ఆస్పత్రికి ప్రవళిక అనే మహిళ వచ్చింది. అదే సమయంలో ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీకి జగ్గారెడ్డి వచ్చారు. ఆస్పత్రి ప్రాంగణంలోని మహిళల వార్డు వద్ద చంటిపాపను ఎత్తుకొని నిల్చొని ఉన్న ప్రవళికను పలకరించారు.

ఫిట్స్ వచ్చిన పాపలో చలనం లేకపోవడంతో ఒక్కదాన్నే ఆస్పత్రికి వచ్చానని ప్రవళిక చెప్పింది. దాంతో జగ్గారెడ్డి తన కారులో తల్లీబిడ్డను ఎక్కించుకొని ఎంసీహెచ్ వద్దకు తీసుకెళ్లి, .వైద్యులతో మాట్లాడి వెంటనే చికిత్స ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.

# కోహడ మార్కెట్ యార్డ్ లో మంత్రి పొన్నం పర్యటన

హుస్నాబాద్ కోహెడ మార్కెట్ కమిటీ లో 1,61 కోట్ల రూపాయలతో ఓపెన్ షెడ్ , ఫ్లాట్ ఫారం , మీటింగ్ హాల్ నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. తరువాత మార్కెట్ యార్డు ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు.। ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్ ,వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతి రెడ్డి , సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు , ఇతర ముఖ్య నేతలు ,అధికారులు పాల్గోన్నారు.

# ఇంటింటికీ వెళ్ళండి, ఓటర్లను ఎస్ఐఆర్ లో భాగస్వాములను చేయండి

## మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్ సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవెల్ ఏజెంట్ లు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎస్ఐఆర్ పై ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సమావేశం నిర్వహించారు.తలసాని మాట్లాడుతూ ఈ నెల 10 తో ఎస్ఐఆర్ గడువుముగియనుంది. ప్రతి ఓటరు ఎన్యుమరేటర్ ఫారం సమర్పించారా? లేదా? తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని అన్నారు.ఎస్ఐఆర్ ఖీఅనేది బీఎల్వో, బీఎల్యే , రాజకీయ పార్టీల బాధ్యత మాత్రమే కాదు ప్రతి ఓటరు యొక్క బాధ్యతగా భావించి ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనాలి. ఎన్యుమరేటర్ ఫారం అందని ఓటర్లు ఉంటే వారికి ఫారం అందించేలా చర్యలు తీసుకోవాలి. బీఎల్యే సహకారంతోనే ఎస్ఐఆర్ కార్యక్రమం కొనసాగుతుంది. బీఎల్వో లు సక్రమంగా విధులు నిర్వహించడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. బీఎల్వో లు సక్రమంగా విధులు నిర్వహిస్తే బీఎల్యే లు, రాజకీయ పార్టీల జోక్యం అవసరం ఉండదని అన్నారు.

# చింతలపూడిలో కుంకుమపువ్వు సాగు

ఏలూరు, ఆగస్టు 6 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కుంకుమ పువ్వు సాగు చేయాలని నిర్ణయించింది. కుంకుమ పువ్వు సాగుకు సంబంధించి చేసిన ప్రయోగాలు విజయవంతం కావడంతో సాగు దిశగా చర్యలు తీసుకుంటోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో 30 ఎకరాల్లో కుంకుమ పువ్వు సాగు చేయాలని ప్లాన్ చేశారు. అనుమతులన్నీ రాగానే కుంకుమ పువ్వును సాగు చేసేందుకు 30 ఎకరాల భూమిని కేటాయించనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కుంకుమ పువ్వు సాగు దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గతంలో ప్రయోగాత్మకంగా సాగు చేయగా మంచి ఫలితాలు రావడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి కేంద్రంగా కుంకుమ పువ్వు సాగు చేయనున్నారు. ఏపీ ప్రభుత్వం 30 ఎకరాల్లో కుంకుమ పువ్వు సాగుకు కేటాయించాలని భావిస్తోంది. వాస్తవానికి ముందు లంగసింగి ప్రాంతంలో కుంకుమ పువ్వు సాగు చేద్దామని భావించారు.. కానీ అక్కడ అనువైన భూమి లేకపోవడంతో చింతపల్లిలో సాగు చేయాలని నిర్ణయించారు.చింతపల్లిలో కుంకు పువ్వు సాగుకు సంబంధించి శాస్త్రవేత్తలు రెండేళ్లుగా చేస్తున్న ప్రయోగాలు విజయవంతం అయ్యాయి. ఈ ప్రాంతంలో ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో మూడు వేర్వేరు వాతావరణ పరిస్థితుల్లో సాగు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. చింతపల్లిలో కుంకుమ పువ్వు సాగుకు.. కృష్ణా జిల్లాకు చెందిన 'స్నాప్ గ్రీన్‌మ్యాన్స్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీ ముందకు వచ్చింది. విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందం కూడా చేసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు దక్కుతాయంటున్నారు. ఏపీ ప్రభుత్వం కుంకుమ పువ్వు సాగు కోసం కేటాయించే 30 ఎకరాల్లో.. 18 ఎకరాల్లో సాగు ఉంటుంది, 3 ఎకరాల్లో ఇండోర్ పర్యావరణ పరిరక్షణ, మిగిలిన 9 ఎకరాల్లో ప్రాసెసింగ్, పరిశోధన, శిక్షణ, పరిపాలనా భవనాలు వంటి వాటి కోసం కేటాయించారు.కుంకుమ పువ్వు సాగు పరిశ్రమ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసిన వారికి కూడా మంచి అనుభవం ఉంది అంటున్నారు. ఏపీ ప్రభుత్వం ఈ అంశాలన్నీ పరిగణలోకి తీసుకుని చింతపల్లిలో కుంకుమపువ్వు సాగుకు అడుగులు వేస్తోంది. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సుగంధ ద్రవ్య బోర్డు, సేంద్రీయ ధృవీకరణ, ఉద్యానవన శాఖ నుంచి అనుమతులు రాగానే భూమిని అధికారికంగా కేటాయిస్తారు. దేశవ్యాప్తంగా కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్? వంటి చల్లని ప్రాంతాల్లో ఎక్కువగా కుంకుమ పువ్వు సాగు చేస్తున్నారు. మనకు 100 టన్నుల డిమాండ్ ఉంటే.. దేశీయంగా కేవలం 3.46 టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి 300 టన్నులు ఉంటే.. ఇరాన్?, స్పెయిన్ దేశాలు ఒకటి, రెండు స్థానాల్లో ఉన్నాయి.

# ఐఎన్ఎస్ డేగ ఇక జ్ఞాపకమేనా !!

విశాఖపట్టణం, ఆగస్టు 6 ఆరు దశాబ్దాలకు పైగా విశాఖపట్నానికి విమానంలో వచ్చిన ప్రతి ప్రయాణికుడూ సాధారణ విమానాశ్రయంలో దిగలేదు... భారత నౌకాదళ వైమానిక స్థావరంలోనే అడుగుపెట్టాడు. మీ విమానం ల్యాండ్ అయిన అదే రన్‌వేపై ప్రతి ఉదయం హాక్ జెట్ శిక్షణ విమానాలు గర్జిస్తూ ఆకాశంలోకి దూసుకెళ్లేవి. టెర్మినల్ పక్కనే జలాంతర్గాములను వేటాడే హెలికాప్టర్లు నిలిపిన హ్యాంగర్లు కనిపించేవి. పౌర విమానాలు, యుద్ధ విమానాలు... రెండూ ఒకే రన్‌వేను పంచుకోవడం విశాఖకు మాత్రమే ప్రత్యేకమైన దృశ్యం. "విశాఖ అంటే అంతే" అన్నట్టే వైజాగ్ ఎయిర్పోర్ట్ ఆపరేషన్స్ సాగాయి.ఆగస్టు 1, 2026న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భోగాపురంలోని "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని" ప్రారంభించారు. ఆగస్టు 17నుంచి అన్ని కమర్షియల్ విమాన సర్వీసులు అక్కడికి మారనున్నాయి. దీంతో ఆరు దశాబ్దాలుగా ప్రయాణికులను ఆహ్వానించిన ఐఎన్ఎస్ డేగా ఇకపై పూర్తిగా నావికాదళ విమాన స్థావరంగానే కొనసాగనుంది.ఈ సందర్భంగా ఒక ప్రశ్న సహజంగానే వస్తుంది. ఐఎన్ఎస్ డేగా కథ ఎక్కడ మొదలైంది? ఇప్పుడు దాని భవిష్యత్తు ఎలా ఉండబోతోంది?యుద్ధ అవసరాల కోసం నిర్మించిన రన్‌వే... తర్వాత నౌకాదళ గూటిగా మారిందిఐఎన్ఎస్ డేగా చరిత్ర భారత నౌకాదళంతో కాదు... రెండో ప్రపంచ యుద్ధంతో ప్రారంభమవుతుంది. ఆ సమయంలో భారత తూర్పు తీరంలో సైనిక కార్యకలాపాలకు మద్దతుగా రాయల్ ఎయిర్ ఫోర్స్ నావల్ ఆర్మమెంట్ డిపో సమీపంలో ఒక ఎయిర్‌స్ట్రిప్ నిర్మించింది. యుద్ధం ముగిసిన తర్వాత ఆ రన్‌వే దాదాపు నిరుపయోగంగా మారిపోయింది. 1962లో పౌర విమానాల కోసం మళ్లీ తెరిచినా ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉండటంతో సేవలు పలుమార్లు నిలిచిపోయాయి.భారత నౌకాదళం తన వైమానిక విభాగాన్ని విస్తరించే క్రమంలో 1972 డిసెంబరులో విశాఖలో కార్యకలాపాలు ప్రారంభించింది. తొలుత ఐఎన్ఎస్ సర్కార్స్ నుంచి హెలికాప్టర్ యూనిట్‌ను నడిపింది. నాలుగేళ్లలో పౌర విమానాశ్రయం పక్కనే హెలిప్యాడ్లు, హ్యాంగర్లు ఏర్పడ్డాయి. 1986లో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విశాఖ విమానాశ్రయాన్ని అధికారికంగా భారత నౌకాదళానికి అప్పగించింది.భారత పౌర విమానయాన చరిత్రలో ఇది అత్యంత అరుదైన నమూనా. సాధారణంగా సైనిక స్థావరాల్లో పౌర విమానాల కోసం చిన్న ఎన్‌క్లేవ్ ఉంటుంది. విశాఖలో మాత్రం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం నావికాదళ స్థావరం లోపలే నడిచింది. 1991 అక్టోబర్ 21న వైస్ అడ్మిరల్ లక్ష్మీనారాయణ రామ్‌దాస్ దీనిని అధికారికంగా "ఐఎన్ఎస్ డేగా" గా ప్రారంభించారు.డేగా" అంటే మనకు తెలిసిన గద్ద జాతి పక్షి. శక్తి, వేగానికి ప్రతీకగా నిలిచే ఆ పేరు... తర్వాతి కాలంలో హాక్ జెట్లు, కామోవ్ హెలికాప్టర్లు, నిఘా విమానాలకు కేంద్రంగా ఎదిగి ఈ స్థావరానికి సరిగ్గా సరిపోయింది.2000ల దశకం ఐఎన్ఎస్ డేగా రూపురేఖలనే మార్చేసింది. 2007లో 10 వేల అడుగుల కొత్త రన్‌వే అందుబాటులోకి వచ్చింది. వెంటనే రాత్రి వేళల్లో కూడా విమాన కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. గోవా నుంచి కామోవ్ హెలికాప్టర్లతో కూడిన ఐఎన్ఏఎస్-333 "ఈగిల్స్", తర్వాత హాక్ జెట్ శిక్షణ విమానాలతో ఐఎన్ఏఎస్-551 "ది ఫాంటమ్స్" ఇక్కడికి వచ్చాయి. 2009 నాటికి ఐదు నౌకాదళ స్క్వాడ్రన్లు, యుద్ధ నౌకల విమాన యూనిట్లు, నెలకు 550కుపైగా కమర్షియల్ విమానాలు... అన్నీ ఒకే రన్‌వేను పంచుకునే స్థాయికి ఐఎన్ఎస్ డేగా చేరుకుంది.విశాఖ ప్రజలకు ఇది రోజువారీ జీవితంలో భాగమైపోయింది. పైన హాక్ జెట్ గర్జిస్తే అది సాధారణ దృశ్యమే. కానీ ఐఎన్ఎస్ డేగా కేవలం విమానాశ్రయం మాత్రమే కాదు. ప్రతి ఏడాది బంగాళాఖాతంలో విరుచుకుపడే తుపాన్లు, వరదల సమయంలో సహాయక చర్యల్లో ముందుండేది. తూర్పు నౌకాదళ కమాండ్ అడ్వెంచర్, స్కైడైవింగ్ కార్యక్రమాలకు కూడా ఇదే కేంద్రంగా నిలిచింది.ఈ ద్వంద్వ వినియోగ వ్యవస్థ విశాఖకు ప్రత్యేక గుర్తింపునిచ్చింది. అయితే అదే కాలక్రమంలో దాని బలహీనతగా కూడా మారింది. మూడు వైపులా కొండలు ఉండటంతో విమానాలు ఒకే దిశలో టేకాఫ్, ల్యాండింగ్ చేయాల్సి వచ్చేది. గంటకు దాదాపు పది విమానాలకే పరిమితి. అదీ కాక పౌర విమానాల షెడ్యూల్ మొత్తం నౌకాదళ శిక్షణ సమయాలకు అనుగుణంగానే ఉండేది. ఇంతలో విశాఖ నగరం విస్తరించింది. ఉక్కు పరిశ్రమలు, ఫార్మా కంపెనీలు, పోర్టు ఆధారిత పెట్టుబడులతో దేశంలో వేగంగా ఎదుగుతున్న నగరంగా మారింది. 1990ల అవసరాలకు సరిపోయే విమానాశ్రయం... 2020ల విశాఖ అవసరాలకు సరిపోలేని పరిస్థితి ఏర్పడింది.ఎన్నో సంవత్సరాలుగా ప్రతిపాదనలకే పరిమితమైన భోగాపురం విమానాశ్రయం చివరకు సాకారమైంది. సుమారు ?4,700 నుంచి ?5,600 కోట్ల వ్యయంతో పీపీపీ విధానంలో జీఎంఆర్ నిర్మించిన "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం", విశాఖకు ఈశాన్యంగా విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలో సిద్ధమైంది. 3,800 మీటర్ల రన్‌వేతో భారీ వైడ్‌బాడీ విమానాలు దిగే సామర్థ్యం దీనికి ఉంది. మొదటి దశలో ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా, భవిష్యత్తులో నాలుగు కోట్ల వరకు విస్తరించేలా దీన్ని రూపకల్పన చేశారు. డీజీసీఏ లైసెన్స్, బీసీఏఎస్ భద్రతా అనుమతులు, అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ హోదా... అన్నీ పూర్తయ్యాయి. ఆగస్టు 17 నుంచి దేశీయ, అంతర్జాతీయ కమర్షియల్ విమానాలన్నీ భోగాపురం నుంచే నడవనున్నాయి. విశాఖకు చిరునామాగా ఉన్న"ఐఎన్ఎస్" ఐఏటీఏ కోడ్ కూడా అక్కడికే మారుతుంది.ఈ మార్పుతో మూతపడేది పౌర ప్రయాణికుల టెర్మినల్ మాత్రమే. నావికాదళ స్థావరం మాత్రం యథావిధిగా కొనసాగుతుంది. సైనిక విమానాలు, నౌకాదళ కార్యకలాపాలు, విపత్తు సహాయక చర్యలు, ప్రభుత్వ ప్రత్యేక విమానాలు, వీఐపీ రాకపోకలు... అన్నింటికీ ఐఎన్ఎస్ డేగా సేవలందిస్తూనే ఉంటుంది. అంతేకాదు, కమర్షియల్ విమానాల ఒత్తిడి తొలగిపోవడంతో విశాఖ గగనతలంపై భారత నౌకాదళానికి పూర్తి నియంత్రణ లభిస్తుంది. ఇప్పటి వరకు పౌర విమానాల షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకుని చేయాల్సి వచ్చిన అడ్జస్ట్మెంట్లు ఇక అవసరం ఉండవు. శిక్షణ విమానాలు పెంచడం, నౌకాదళ కార్యకలాపాలను విస్తరించడం, అత్యవసర పరిస్థితుల్లో మరింత వేగంగా స్పందించడం... ఇవన్నీ మరింత సులభమవుతాయి.ఐఎన్ఎస్ డేగా ఎప్పుడూ శాశ్వత పౌర విమానాశ్రయంగా లేదు. భౌగోళిక పరిస్థితులు, కాలానుగుణ అవసరాలు కలిసి తాత్కాలిక ఏర్పాటుగా మొదలైన వ్యవస్థ... మూడు దశాబ్దాలకు పైగా విశాఖ నగరానికి సేవలందించింది. దాని వల్ల విశాఖ దేశవ్యాప్తంగా మెరుగైన వైమానిక అనుసంధానం పొందింది. అదే సమయంలో పరిమిత సామర్థ్యం, యుద్ధ విమానాలతో రన్‌వే పంచుకోవాల్సిన పరిస్థితిని కూడా భరించింది. ఇప్పుడు ఆ రెండు పాత్రలు విడిపోతున్నాయి. విశాఖకు ప్రపంచస్థాయి అంతర్జాతీయ విమానాశ్రయం లభిస్తోంది. ఐఎన్ఎస్ డేగా మాత్రం తన అసలు స్వరూపానికి తిరిగి వెళ్తోంది... తూర్పు నౌకాదళానికి పూర్తిస్థాయి వైమానిక కేంద్రంగా. ఇకపై ఆ పాత రన్‌వేపై హాక్ జెట్ గర్జిస్తూ ఆకాశంలోకి ఎగిరినప్పుడు... దాని వెనుక టేకాఫ్ కోసం బోయింగ్-737 విమానాల వరుస కనిపించదు అంతే

# వారసుడిగా విమర్శలు – లోకేష్ పనితీరుపై పొగడ్తలు

విజయనగరం, ఆగస్టు 6 విజయనగరం జిల్లా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం ముగించుకుని తిరుగుపయనమైన సందర్భంలో.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భుజం తట్టి "శభాష్ లోకేశ్! చాలా బాగా పనిచేస్తున్నావు.. ఇదే వేగం, స్ఫూర్తితో ముందడుగు వేయి" అని అభినందించడం కేవలం ఒక సాధారణ వీడ్కోలు మర్యాద మాత్రమే కాదు. భారత రాజకీయాల్లో సీనియర్ నేతల గుర్తింపు పొందడం అంత సులభం కాని తరుణంలో, ప్రధాని స్థాయిలో లభించిన ఈ ఆత్మీయ ప్రశంసా వాక్యాలు నారా లోకేశ్ పాలనా నైపుణ్యానికి, క్రమశిక్షణతో కూడిన పట్టుదలకు దక్కిన జాతీయ స్థాయి ముద్రగా చెప్పుకోవచ్చు.

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన ప్రారంభంలో లోకేశ్ తీవ్ర ప్రతికూల విమర్శలను, సోషల్ మీడియా ట్రోలింగ్‌ను ఎదుర్కొన్నారు. వారసత్వం అనే నైతిక బరువుతో ప్రయాణం ప్రారంభించిన ఆయన, విమర్శలను ఎదురుదాడికి సాకుగా మార్చుకోకుండా పరిపాలనా సామర్థ్యం, పక్కా కార్పొరేట్ మేనేజ్‌మెంట్ స్కిల్స్‌తో తనను తాను మలచుకున్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి చొచ్చుకెళ్లడం, మంగళగిరి నియోజకవర్గంలో రికార్డు విజయం సాధించడమే కాకుండా.. కార్నెగీ మెల్లన్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాల విద్యాభ్యాసం అందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పాలనలో సమర్థవంతంగా వినియోగిస్తూ ఒక ప్రొఫెషనల్ లీడర్‌గా ఎదిగారు.విజయనగరం భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం, యోగాంధ్ర ప్రపంచ రికార్డు కార్యక్రమాల నిర్వహణ, లేదా గతంలో ప్రధాని మోదీ ఏపీ పర్యటనల సమన్వయం ఇలా ప్రతి ఈవెంట్‌లోనూ లోకేశ్ చూపించిన ఆర్గనైజింగ్ స్కిల్స్ ప్రధానిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్, గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్‌తో పాటు విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలపై ప్రధాని మోదీ ముందే సమాచారం పొంది ఉండటంతోనే.. వేదికపై పబ్లిక్‌గా లోకేశ్‌ను ప్రశంసించారని స్పష్టమవుతోంది. ఇది ఒక యువ నాయకుడి కష్టానికి, పారదర్శక కార్యాచరణకు దక్కిన ప్రతిఫలం అనుకోవచ్చు. వారసత్వ రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకించే ప్రధాని మోదీ గతంలో లోకేష్ ను కూడా విమర్శించారు. కానీ ఇప్పుడు అభినందిస్తున్నారు. ప్రధాని శభాష్ అని అనడం వెనుక లోకేశ్ సొంతంగా సంపాదించుకున్న గుర్తింపే ప్రధాన కారణం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల వికాస శాఖల మంత్రిగా గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆంధ్రప్రదేశ్ వైపు ఆకర్షించడంలో లోకేశ్ నిరంతరం విదేశీ ప్రతినిధులతో సమావేశమవుతూ చురుగ్గా పనిచేస్తున్నారు. పెట్టుబడుల సేకరణ, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పనలో ఆయన చూపుతున్న వేగం జాతీయ స్థాయిలో కూడా చర్చనీయాంశమైంది. మరోవైపు విపక్షాలు చేసే రాజకీయ విమర్శలకు సైతం లోకేశ్ ఇప్పుడు సంయమనంతో, సమాచార ఆధారిత సమాధానాలు ఇస్తూ ఒక సీనియర్ స్టేట్స్‌మన్‌లా వ్యవహరిస్తున్నారు. పార్టీలో తండ్రి చంద్రబాబు నాయుడి పక్కన ఒక బలమైన రెండో శ్రేణి నాయకత్వంగా నిలబడటమే కాకుండా, ఎన్డీయే కూటమి సమన్వయంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. పవన్ కల్యాణ్ వంటి జనసేన అధినేతతో, బిజెపి కేంద్ర నాయకత్వంతో సౌహార్ద్రపూర్వక సంబంధాలను నిర్వహిస్తూ కూటమికి బలమైన ఆధారంగా నిలిచారు.సొంత ప్రయాణంలో తండ్రి నీడ నుంచి బయటకు వచ్చి, తనదైన శైలిలో పాలన సాగిస్తూ, శభాష్ అని ప్రధాని చేత పటించుకోవడం ఒక యువ నేతకు అతిపెద్ద పొలిటికల్ మైలురాయి. దేశంలోనే అత్యంత ప్రామిసింగ్ యంగ్ పొలిటీషియన్లలో ఒకరిగా ఎదిగిన లోకేశ్‌కు ప్రధాని ఇచ్చిన ఈ బూస్ట్, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, విద్యా వికాసంలో మరింత వేగాన్ని నింపడమే కాక.. జాతీయ స్థాయిలో ఆయన ప్రాధాన్యతను మరింత పెంచనుందనడంలో సందేహం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎలా ఎదిగాడో...దానికి డబుల్ స్పీడ్ లో...
# దిగజారిన ఉదయ్ కృష్ణారెడ్డి

ఒంగోలు, ఆగస్టు 6, ట్రెయినీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కష్టపడి పైకి వచ్చారు. ఎంత వేగంగా ఎదిగారో.. అంతే స్పీడ్ గా పతనమయ్యారు. ఒక బలహీనత ఆయన కెరీర్ ను ప్రమాదంలోకి నెట్టేసింది. మహిళలతో సంబంధాల కోసం ఉదయ్ కృష్ణారెడ్డి ఐపీఎస్ ఉద్యోగానికే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నారు. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కేసులో ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు పోలీసుల విచారణతో వెదలయింది. ట్రెయినీ మహిళ ఐపీఎస్ తో మాత్రమే కాకుండా మరో మహిళతోనూ వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడయింది. తమ ప్రాంతానికి చెందిన మహిళ హైదరాబాద్ లో ఉండటం, ఆమెను లోబర్చుకున్నారన్న ఆరోపణలు ఉదయ్ కృష్ణారెడ్డిపై వినిపిస్తున్నాయి.... ట్రయినీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తులో కీలక పురోగతి కనిపిస్తుంది. ఉదయ్ కృష్ణారెడ్డి గదిలో కత్తి, రెండు ప్రేమలేఖలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వివాహితతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. బాధితురాలిని కలిసిన తర్వాత ఉదయ్‌కు వివాహిత దూరమైనట్లు కూడా కనుగొన్నారు. తోటి ట్రైనీ మహిళా ఐపీఎస్ అధికారిణిపై వేధింపుల కేసులో అరెస్టయిన ట్రెయినీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి సంబంధించి దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నగర మహిళా భద్రతా విభాగం డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ నేతృత్వంలో సాగుతున్న విచారణలో నిందితుడి విపరీత ప్రవర్తన, ఇతర సంబంధాలపై కీలక ఆధారాలు లభ్యమయ్యాయి... కేసులో భాగంగా సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం పోలీసులు అశోక్‌నగర్‌లోని ఉదయ్ కృష్ణారెడ్డి గదిలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒక ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌తో పాటు ఒక కత్తి, వేర్వేరు చేతిరాతలతో ఉన్న రెండు ప్రేమలేఖలను స్వాధీనం చేసుకున్నారు. ఈ లేఖల ఆధారంగా ఆరా తీయగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వివాహితతో ఉదయ్‌కు సన్నిహిత సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 2014లో వివాహమైన సదరు మహిళ, 2023 నుంచి భర్తకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే ఆమెకు ఉదయ్‌తో పరిచయం ఏర్పడినట్లు తెలిసింది. ఉదయ్ సూచన మేరకే ఆ మహిళ తన పాత ఉద్యోగాన్ని వదిలేసి, అశోక్‌నగర్‌లోని ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో చేరినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగాక, లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉందామని ఉదయ్ ప్రతిపాదించగా, చట్టబద్ధంగా విడాకులు రాకపోవడంతో ఆమె నిరాకరించినట్లు సమాచారం. ఈ కేసులో మరో కీలకమైన విషయం ఏమిటంటే.. ఈ ఏడాది ఫిబ్రవరిలో బాధితురాలైన ట్రెయినీ ఐపీఎస్ అధికారిణిఆ వివాహితను కలిసి ఉదయ్ కృష్ణారెడ్డి విపరీత ప్రవర్తన, తనపై జరిపిన దాడుల గురించి వివరించారు. దీంతో అతడి నిజస్వరూపం తెలుసుకున్న ఆ మహిళ, అప్పటి నుంచి ఉదయ్‌కు దూరంగా ఉంటున్నట్లు పోలీసుల విచారణలో స్పష్టమైంది. బాధితురాలి గదిలోకి ఉదయ్ బలవంతంగా ప్రవేశించి ఆమె ఫోన్‌ను లాక్కున్నట్లు కూడా పోలీసులకు బలమైన ఆధారాలు లభించాయి. శిక్షణ సమయంలోనూ ఉదయ్ కృష్ణారెడ్డి అతి కోపం, ప్రవర్తన కారణంగా తోటి అధికారులు మానసికంగా ఇబ్బంది పడినట్లు తెలుస్తోంది.ఈ కేసులో భాగంగా పోలీసులు ఇప్పటివరకు దాదాపు 20 మంది నుంచి వాంగ్మూలాలు సేకరించారు

# తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోనే ఓట్లు మిస్

విజయవాడ, ఆగస్టు 6 ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సంచలనం సృష్టిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.16 కోట్ల ఓటర్లలో ఏకంగా 44.89 లక్షల ఓటర్లు అంటే సుమారు 10.8 శాతం ఓటర్ల పేర్లను అధికారులు ముసాయిదా జాబితాలో అన్ కలెక్టబుల్ కేటగిరీ కింద తొలగించేందుకు సిద్ధం చేశారు. జులై 31న విడుదలైన ఈ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం.. రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3.71 కోట్లకు పడిపోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర అలజడి రేపుతోంది.ఈ భారీ ఓట్ల గల్లంతు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే.. 15.22 లక్షల మంది మరణించిన వారు కాగా, 22.99 లక్షల మంది శాశ్వతంగా నివాసం మారినవారు లేదా ఫారమ్‌లు సమర్పించని అన్ కలెక్టబుల్ కేటగిరీలో ఉన్నారు. మరో 7.37 లక్షల ఓట్లను ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న డూప్లికేట్ ఓట్లుగా అధికారులు వర్గీకరించారు. ముఖ్యంగా రాయలసీమ , కోస్తా జిల్లాల్లో ఓట్ల రద్దు అత్యధికంగా నమోదైంది. నెల్లూరు జిల్లాలో అత్యధికంగా 2.91 లక్షల ఓట్లు, తిరుపతి జిల్లాలో 2.88 లక్షలు, కర్నూలులో 2.74 లక్షలు, అనంతపురంలో 2.48 లక్షలు, వైఎస్సార్ కడపలో 2.45 లక్షలు, విశాఖపట్నంలో 2.39 లక్షల ఓట్లు తొలగింపు లిస్టులోకి వెళ్లాయి.ఈ భారీ ప్రక్రియ వెనుక అసలేం జరుగుతోంది.. వీరంతా ఎటు పోయారనే ప్రశ్న అందరిలోనూ ఆసక్తి రేపుతోంది. ఉపాధి, విద్య, వ్యాపార రీత్యా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లేదా ఇతర నగరాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారు క్షేత్రస్థాయి రీ-వెరిఫికేషన్ సమయంలో లభించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు. రాజకీయ నష్ట కోణంలో చూస్తే, ఈ ఓట్ల గల్లంతు ప్రభావం రెండు ప్రధాన పార్టీలపై పడే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తూ సొంత ఊళ్లకు వచ్చి ఓటేసే మైగ్రెంట్ ఓటర్లు వైఎస్సార్‌సీపీ లేదా టీడీపీ మద్దతుదారులనే లెక్కలు పార్టీల వద్ద ఉన్నాయి. క్షేత్రస్థాయిలో తమ మద్దతుదారుల పేర్లు పొరపాటున ఈ 44 లక్షల జాబితాలో చేరాయేమోనని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమితో పాటు ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికల వేళ ఈ ఓట్ల వ్యత్యాసం గెలుపోటములను శాసించే స్థాయిలో ఉంది.ఎన్నికల సంఘం, సీఈఓ వివేక్ యాదవ్ స్పష్టం చేసిన దాని ప్రకారం, ఇది కేవలం ముసాయిదా మాత్రమే. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు హక్కునూ నోటీసు, విచారణ లేకుండా తొలగించబోమని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఆగస్టు నెల అంతా క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ నడుస్తోంది. తమ పేరు పొరపాటున గల్లంతైతే ఫారమ్-6 సమర్పించి, సరైన ఆధారాలు చూపిస్తే అక్టోబర్ 3న విడుదలయ్యే తుది ఓటర్ల జాబితాలో మళ్లీ పేరు చేరుతుందని ఈసీ వెల్లడించింది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో గ్రామీణ మరియు పట్టణ పరిధిలో బూత్ లెవెల్ ఏజెంట్లను అలర్ట్ చేసిన కూటమి, వైఎస్సార్‌సీపీ నేతలు ప్రతి నియోజకవర్గంలో రద్దయిన ఓట్ల జాబితాను రీ-వెరిఫై చేసే పనిలో పడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటూ విలువైనదే అయినందున, అసలైన ఓటర్లు తమ హక్కును కోల్పోకుండా చూసేందుకు పొలిటికల్ పార్టీలు డిజిటల్ క్యాంపెయిన్లు, డోర్-టు-డోర్ వెరిఫికేషన్లను ముమ్మరం చేశాయి.

# అనగానికి రాజకీయ ఇబ్బందులు

గుంటూరు, ఆగస్టు 6, తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన ప్రధాన అనుచరుడు గూడపాటి శ్రీనివాసరావు పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరడం ఒకరకంగా సాక్ అని చెప్పాలి. మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న రేపల్లె నియోజకవర్గంలో స్థానిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో రేపల్లెకు చెందిన టీడీపీ నేత గూడపాటి శ్రీనివాసరావు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో ఆయన పార్టీని వీడుతూ, వైసీపీ కాంగ్రెస్ పార్టీ అధినేతను కలిసి త్వరలోనే ఆ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. రేపల్లె టీడీపీ నేత గూడపాటి శ్రీనివాసరావు పార్టీ వీడటం కేవలం తన వ్యక్తిగత కారణాలరీత్యా రాజీనామా చేశానని చెప్పారు. అనగాని సత్యప్రసాద్ వరసగా మూడు సార్లు రేపల్లె నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 2014లో తొలిసారి గెలిచిన అనగాని సత్యప్రసాద్ తర్వాత 2019, 2024 ఎన్నికల్లోనూ విజయం సాధించి హ్యాట్రిక్ విక్టరీని కొట్టారు. ఈ విజయం వెనక గూడపాటి కష్టం ఉందని ఆయన అనుచరులు చెబుతున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టారు. రేపల్లె నియోజకవర్గంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ కుటుంబ సభ్యుల జోక్యం ఎక్కువయిందని, పార్టీ కోసం, ఆయన గెలుపు కోసం పనిచేసిన వారిని మంత్రి అయిన తర్వాత పట్టించుకోవడం లేదని గూడపాటి శ్రీనివాసరావు అనుచరులు చెబుతున్నారు. కానీ వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేసినట్లు గూడపాటి హుందాగా చెప్పడం విశేషం. ఇక రంజుగా రాజకీయం వైసీపీ కండువా కప్పుకుని... తాజాగా రేపల్లె నియోజకవర్గం టీడీపీ నేత గూడపాటి శ్రీనివాసరావు వైసీపీలో చేరారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ సమక్షంలో రేపల్లె నియోజకవర్గ టీడీపీ నేత, కాపు నాయకుడు గూడపాటి శ్రీనివాసరావు, అనుచరులు టీడీపీలో చేరారు. జగన్ గూడపాటి శ్రీనివాసరావును పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గతంలో గూడపాటి శ్రీనివాసరావు రేపల్లె నియోజకవర్గంలో కీలక నేతగా ఉన్నారు. రేపల్లెలో పార్టీ విజయం కోసం గూడపాటి శ్రీనివాసరావు పనిచేస్తారని, వచ్చే ఎన్నికల్లో మోహన్ కు మద్దతుగా ప్రకటిస్తారని తెలిపారు. దీంతో రేపల్లె నియోజకవర్గంలోని వైసీపీలో జోష్ పెరిగింది. వచ్చే ఎన్నికల్లో రేపల్లెలో విజయం సాధించడానికి తన వంతు కృషి చేస్తానని, గూడపాటి శ్రీనివాసరావు చెప్పారు. కాపు సామాజికవర్గం నేత వైసీపీలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో ఒకింత సంతోషం వ్యక్తమవుతుంది.

# గుడివాడలోకి కొడాలి ఎంట్రీ

విజయవాడ, ఆగస్టు 6, మాజీ మంత్రి కొడాలని రాజకీయాల్లో మళ్లీ క్రియాశీలకం అయ్యారు. వైసీపీ అధినేతను కలవడం, ప్రభుత్వాన్ని విమర్శించడం వంటి పరిణామాలతో ఆయన గుడివాడ రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ మోడ్‌లోకి వచ్చారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తాడేపల్లిలో ఇటీవల కలిసి పార్టీ బలోపేతంపై చర్చించారు. కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. గుడివాడ రాజకీయాల్లో మళ్లీ తన మార్క్ పోరాటాలకు సిద్ధమవుతున్నారు. గుడివాడలోవరసగా గెలిచిన కొడాలి నాని గత ఎన్నికల్లో కూటమి గాలిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఆయన ఆరోగ్యం బాగా లేక హైదరాబాద్ కే పరిమితమయ్యారు. కొడాలి నాని పై అనేక కేసులు నమోదయ్యాయి. అప్పుడప్పుడు గుడివాడకు రావడం పోలీసు స్టేషన్ కు వచ్చి హాజరు కావడం తిరిగి హైదరాబాద్ వెళ్లిపోతున్నారు. అలాంటి కొడాలి నాని తిరిగి గుడివాడలో వైసీపీ బలోపేతానికి ఆయన సిద్ధమయ్యారని తెలిసింది. మొన్నా మధ్య కొడాలి నాని తన రాజకీయ వారసుడిగా తన సోదరుడి కుమారుడిని ప్రకటించారు. తన రాజకీయ వారసుడిగా తన తమ్ముడి కుమారుడైన కొడాలి అర్జున్ పేరును ప్రకటించారు. నానికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారికి రాజకీయాలపై ఆసక్తి లేకపోవడంతో సోదరుడి కుమారుడిని వారసుడిగా ఎంపిక చేశారు. రాజకొడాలి అర్జున్ 2029 ఎన్నికల్లో కొడాలి నాని స్వయంగా గుడివాడ బరిలో నిలవనుండగా, ఆ తర్వాత 2034 ఎన్నికల్లో అర్జున్ రాజకీయ రంగప్రవేశం చేస్తారని స్పష్టమైందిస్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండగా కొడాలి నాని మళ్లీ యాక్టివ్ అయ్యారు. కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలసి పనిచేయాలని సూచించారు. కేసులు పెట్టి జైల్లో వేస్తే నెల లేదా ఆరు నెలలు ఉంటామని, తర్వాత బయటకు వస్తామని కొడాలి నాని అన్నారు. అంతే కాదు స్థానికసంస్థల ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గంలో ఎక్కడా ఏకగ్రీవం కానివ్వబోమని ప్రకటించారు. అన్ని స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు పోటీ చేస్తారని కొడాలి నాని ప్రకటించారు. గుడివాడలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కొడాలి నాని మాట్లాడుతూ తాను కూడా ఇక కార్యకర్తల చెంతనే ఉంటానని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.

కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ఇక వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన చెప్పడంతో ఇక గుడివాడ అడ్డాగా కొడాలి నాని పనిచేస్తారని ఆయన అనుచరులు చెబుతుతున్నారు.

# ఒక బిడ్డ 18 ఏళ్ల ఖర్చు 1.89 కోట్లా...

హైదరాబాద్, ఆగస్టు 6, ప్రస్తుతం దేశంలో ప్రతీ ఒక్కటి ఖర్చులు పెరిగిపోయాయి. దీంతో యువత పెళ్లిళ్లు అంటేనే ఆమడ దూరం పారిపోతున్నారు. ఇక పెళ్లిళ్లు చేసుకున్న వారు పిల్లలను కనాలంటేనే ఖర్చులు లెక్కేస్తున్నారు. ఒక్కరు ముద్దు, అసలే వద్దు అంటూ పిల్లల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారత్‌లో ఒక బిడ్డను 18 ఏళ్ల వరకు పెంచాలంటే ఎంత ఖర్చు అవుతుందనే అంశంపై కంటెంట్ క్రియేటర్ విఖ్యాత్ సింగ్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఒక మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి.. పిల్లలు పుట్టి, 18 ఏళ్లు వచ్చే వరకు వారికి అయ్యే ఖర్చులను లెక్కించాడు.ఒక కుటుంబం ఒక్కో బిడ్డకు సుమారు రూ.1.39 కోట్లు వెచ్చించాల్సి వస్తుందని విఖ్యాత్ సింగ్ అంచనా వేశారు. ద్రవ్యోల్బణం, ఉన్నత విద్య ఖర్చులు, పెట్టుబడులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ మొత్తం కాస్తా.. రూ.2 కోట్లకు పైగా చేరవచ్చని పేర్కొన్నారు. గర్భధారణ, డెలివరీ, మెడికల్ టెస్టులు, మందులు వంటి ఖర్చులకు సుమారు రూ.3 లక్షలు అవసరమవుతాయని విఖ్యాత్ సింగ్ చెప్పారు. పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్లలో డైపర్లు, టీకాలు, ఫుడ్, ఇతర అవసరాల కోసం మరో రూ.6 లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుందని చెప్పారు.2 ఏళ్ల వయసు నుంచి 18 ఏళ్ల వరకు పిల్లల ఆహారానికి మొత్తంగా రూ.15 లక్షలు ఖర్చు పెట్టాలని విక్రాంత్ సింగ్ తెలిపారు. వారి విద్యకు ప్లే స్కూల్ నుంచి స్కూల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు, ట్రిప్స్ కలిపి ఇంకో రూ.33 లక్షలు అవసరమవుతాయని లెక్కించారు. ఇక ట్యూషన్లకు రూ.9 లక్షలు.. ఆరోగ్య సంరక్షణకు రూ.5.4 లక్షలు.. ఎంటర్‌టైన్‌మెంట్ కోసం రూ.9 లక్షలు.. బట్టలకు రూ.7.2 లక్షలు.. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు రూ.4 లక్షలు.. స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్లకు రూ.8 లక్షలు.. రవాణాకు రూ.8 లక్షలు.. పిల్లలు పుడితే పెద్ద ఇంట్లో నివసించాల్సిన అవసరం వస్తుందని అందుకు అదనంగా అద్దెకు రూ.32.4 లక్షలు ఖర్చవుతుందని వివరించారు.ఈ క్రమంలోనే విఖ్యాత్ సింగ్ విడుదల చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. విఖ్యాత్ సింగ్ చెప్పినట్లు పిల్లల పెంపకం ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో భారంగా మారిందని కొందరు నెటిజన్లు అంగీకరిస్తూ పోస్టులు పెడుతున్నారు. కానీ మరికొందరు మాత్రం తీవ్రంగా ఖండిస్తున్నారు. అన్నీ డబ్బుతోనే ముడిపెట్టకూడదని హితవు పలుకుతున్నారు. పిల్లలు ఇచ్చే ఆనందం, ప్రేమ, కుటుంబానికి వచ్చే సంతోషాన్ని ఎంత డబ్బుతో అయినా కొలవలేమని పేర్కొంటున్నారు. పిల్లల వల్ల కలిగే ఆనందానికి ఎలాంటి విలువ కట్టలేమని పలువురు నెటిజన్లు తమ అభిప్రాయాలను పంచుకున్నారు

# ఏపీ బ్రాండ్ అంబాసిడర్ గా చిరు

విజయవాడ, ఆగస్టు 5, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక బ్రాండ్ అంబాసిడర్‌గా మెగాస్టార్ చిరంజీవిని నియమించే దిశగా ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు, పర్యాటకరంగం అభివృద్ధి , అలాగే ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టుల విశిష్టతను అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు ఆయన ప్రతిభను వినియోగించుకోవాలని భావిస్తున్నారు. ఈ మేరకు ప్రాథమిక సంప్రదింపులు కూడా పూర్తయ్యాయని చెబుతున్నాయి. గతంలో గుజరాత్ పర్యాటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడానికి బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా రంగంలోకి దింపారు. అదే తరహా వ్యూహంతో ఆంధ్రప్రదేశ్ ఇమేజ్‌ను మరింత పెంచేందుకు చిరంజీవి క్రేజ్, గ్లోబల్ పాపులారిటీ ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది.జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు సాధించడంతో పాటు గతంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం చిరంజీవికి ఉంది. సినిమా రంగానికే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయనకున్న విశ్వసనీయత రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయన ఇమేజ్ ద్వారా పర్యాటకులు, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడం మరింత సులువవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.చిరంజీవి వ్యాపార రంగానికి కాకుండా నేరుగా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, టూరిజం ప్రమోషన్ కోసం భాగస్వామి కావడం వల్ల ఇటు సినీ వర్గాల్లోనూ, అటు రాజకీయ రంగాన సరికొత్త ఉత్సాహం నెలకొంది. గత కొన్ని నెలలుగా కూటమి ప్రభుత్వానికి అనుకూల సంకేతాలు ఇస్తూ వస్తున్న చిరంజీవి, ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.ప్రస్తుతం ఈ అంశంపై తుది రూపుదిద్దుకుంటున్న ప్రక్రియ త్వరలోనే కొలిక్కి రానుందని తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి త్వరలోనే దీనికి సంబంధించి అధికారిక సమాచారం లేదా సంతకాల ప్రకటన వెలువడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఒకవేళ ఇది ఖరారైతే, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడంలో మెగాస్టార్ పాత్ర అత్యంత కీలకమైనదిగా మారనుంది.

# మయిన్మార్ తో భారత్ స్మూత్ డీల్

న్యూఢిల్లీ, ఆగస్టు 6, మయన్మార్ సరిహద్దుల్లో దశాబ్దాలుగా గుర్తించని వివాదాస్పద ప్రాంతాల పరిష్కారం కోసం భారత్ భూభాగ మార్పిడి ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సమాచారం. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. “సరిహద్దులో ఇంకా పరిష్కరించని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి... ఆయా అంశాలపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి” అని తెలిపారు. మణిపూర్ సరిహద్దుల వెంబడి మయన్మార్‌తో భూ మార్పిడికి భారత్ సిద్ధమవుతోందన్న నివేదికలపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. సరిహద్దు వివాదాలను పరిష్కరించడానికి చర్చలు జరుగుతున్నాయనే ఈ నివేదికలను ఆయన పరోక్షంగా అంగీకరించారు.దీనిపై అమెరికాకు చెందిన ‘ది డిప్లొమాట్’ పత్రిక కొద్ది వారాల కిందట కథనం ప్రచురించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. మణిపూర్–మాయన్మార్ సరిహద్దులోని పిల్లర్ 65 నుంచి 68 మధ్య ఉన్న సుమారు 2.8 కిలోమీటర్ల పరిధిలోని 1.4 చదరపు మైళ్ల భూభాగాన్ని మార్పిడి చేసుకోవడం ద్వారా సరిహద్దు గుర్తించే ప్రక్రియను పూర్తి చేయాలని భారత ప్రభుత్వం ఒక ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు అధికారిక పత్రాలను ఉటంకిస్తూ జులై 17న సదరు పత్రిక నివేదించింది. భూ మార్పిడి కోసం ప్రతిపాదించిన ప్రాంతం మణిపూర్‌లోని చందేల్ జిల్లాలో, మయన్మార్‌లోని సగైంగ్ ప్రాంతంలో ఉన్న కబావ్ లోయకు ఆనుకొని ఉంది. మే 26, 2026 నాటి అధికారిక పత్రం ప్రకారం, సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియ మూడు నెలల్లో అంటే సుమారుగా ఆగస్టు నాటికి పూర్తి కావాల్సి ఉంది.భారత్, మయన్మార్‌లు అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం గుండా మయన్మార్‌లోని సగైంగ్ ప్రాంతం, చిన్ రాష్ట్రాల్లోకి ప్రవేశించే 1,643 కిలోమీటర్ల పొడవైన అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ సరిహద్దులో మెజార్టీ ప్రాంతం కొండలు, అడవులతో నిండి ఉండి చొరబాట్లకు అనుకూలంగా ఉంటుంది. ఇరువైపులా చారిత్రాత్మకంగా ఒకే వర్గానికి చెందిన గిరిజన జాతులు నివాసం ఉంటున్నారు. కేంద్ర హోం శాఖ ప్రకారం.. పిల్లర్ల ద్వారా సుమారు 1,472 కిలోమీటర్ల సరిహద్దును నిర్ధారించారు. అయితే, ప్రధానంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని లోహిత్ సెక్టార్, మణిపూర్‌లోని కబావ్ లోయలో దాదాపు 171 కిలోమీటర్ల సరిహద్దు ఇంకా పరిష్కారం కాలేదు.‘ది డిప్లొమాట్’ ప్రకారం.. భారత్–మయన్మార్ సరిహద్దులో ఇంకా అపరిష్కృతంగా ఉన్న ప్రాంతంలో గుర్తింపు నిర్ధారణను వేగవంతం చేయడమే భూభాగ మార్పిడి వెనుక ఉద్దేశం. దీనివల్ల సరిహద్దు పొడవునా కంచె నిర్మాణానికి ఆటంకాలు తొలగిపోతాయి.

తత్ఫలితంగా అక్రమ వలసలు, తిరుగుబాటుదారుల కదలికలు, ఇతర సరిహద్దు నేరాలను అరికట్టడానికి వీలు కలుగుతుంది.మయన్మార్ వెంబడి 1,643 కిలోమీటర్ల పొడవైన అంతర్జాతీయ సరిహద్దు కంచె ప్రణాళికను 2024లో భారత్ ప్రకటించింది. అదే సమయంలో 2018 నుంచి అమల్లో ఉన్న భారత్–మయన్మార్ సరిహద్దు స్వేచ్ఛా రాకపోకల విధానాన్ని కూడా రద్దు చేసింది. ఈ విధానం ప్రకారం.. సరిహద్దు సమీపంలో నివసించే గిరిజన వర్గాలు, బోర్డర్ పాస్ ఉపయోగించి వీసా లేకుండా ఒకరి భూభాగంలోకి మరొకరు 16 కిలోమీటర్ల వరకు ప్రయాణించడానికి అనుమతి ఉండేది.ప్రస్తుత భారత్–మయన్మార్ సరిహద్దును 1967 ద్వైపాక్షిక ఒప్పందం కింద నిర్వచించారు. కానీ దానిలోని కొన్ని భాగాలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయి. అపరిష్కృత ప్రాంతాలను ద్వైపాక్షిక సరిహద్దు యంత్రాంగం ద్వారా నిర్ధారిస్తామని, ఇందులో భాగంగా తొమ్మిది పిల్లర్లు గుర్తించి, ఏర్పాటు చేస్తామని 2018లో పార్లమెంట్‌కు కేంద్రం తెలిపింది. మణిపూర్‌లోని అత్యంత సున్నితమైన ప్రాంతాల్లోని 64–68 పిల్లర్ల మధ్య ఉన్న మోల్చామ్ సెక్టార్, 75– 79 పిల్లర్ల మధ్య ఉన్న మోరే సెక్టార్, 88–95 మధ్య ఉన్న చోరో ఖునౌ సెక్టార్ కీలకమైనవి. మయన్మార్‌తో విస్తృతమైన సరిహద్దు వివాదం ఏదీ లేదని, కేవలం తొమ్మిది పిల్లర్ల మధ్య ప్రాంతాలపై మాత్రమే ద్వైపాక్షిక యంత్రాంగాల ద్వారా పరిష్కరిస్తున్నామని భారత్ తరుచూ చెబుతోంది. అయితే, పొరుగు దేశాల మధ్య భూభాగ మార్పిడి అసాధారమైంది ఏమీ కాదు. 2015లో భారత్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన భూ సరిహద్దు ఒప్పందం ద్వారా న్యూఢిల్లీ తన భూభాగంలోని 111 ఎన్‌క్లేవ్‌లను ఢాకాకు బదిలీ చేసి, బదులుగా 51 బంగ్లాదేశ్ ఎన్‌క్లేవ్‌లను పొందింది. దీంతో 41 ఏళ్ల నాటి సరిహద్దు వివాదం ముగిసింది. అయితే, ఈ ప్రతిపాదన మణిపూర్‌లో ఇప్పటికే వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ‘ది డిప్లొమాట్’ నివేదిక తర్వాత స్థానిక ఇంఫాల్ టైమ్స్ కథనం ప్రకారం.. మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ కేంద్రానికి తీవ్ర హెచ్చరికలు చేసింది.

తమ రాష్ట్ర భూభాగంలో చిన్న భాగాన్ని కూడా మయన్మార్‌కు అప్పగించవద్దని, ఒకవేళ అటువంటి ప్రతిపాదనను అమలు చేస్తే, ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ‘కొకొమి’ స్పష్టం చేసింది

# కాంగ్రెస్ వైపు యువత మారుతోందా

హైదరాబాద్, ఆగస్టు 6, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెన్ జీకి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో యువతను ఆకట్టుకునేందుకు అవసరమైన వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డి జెన్ జీ నేతలతో తరచూ సమావేశమవుతున్నారు. వారి సమస్యలను తెలంగాణలో పరిష్కరించడమే కాకుండా వారు ఎన్నికల్లో పోటీ చేసే వయసు విషయంలోనూ వయసును తగ్గించాలని ఇటీవల రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీని నిరిసిస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద యువత ఆందోళనలతో కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. రాష్ట్రంలోనూ యువ ఓటర్లకు గాలం వేయాలన్న ప్లాన్ లో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో సీనియర్ నేతలను పక్కన పెట్టి యువతకు సీట్లు కేటాయించేలా ఢిల్లీ పర్యటనలో పార్టీ హైకమాండ్ ను ఒప్పించనున్నారని తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టసభల్లో ‘జెన్ జీ’ యువతకు ప్రాతినిధ్యం పెరగాలని, పోటీ చేసే వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరడం ద్వారా యువత దృష్టిని ఆకర్షిస్తున్నారు. భవిష్యత్ రాజకీయాల్లో యువత పాత్ర కీలకం అని ఆయన భావిస్తున్నారు. అయితే, విద్యార్థుల నైపుణ్యాలపై ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు రాష్ట్రంలో రాజకీయ చర్చకు దారితీశాయి.రేవంత్ రెడ్డి వ్యూహం మరియు ప్రాధాన్యతలు యువత వైపు ఇటీవల కాలంలో కనిపించడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. చట్టసభల్లో జెన్ జీ యువతకు అవకాశం కల్పించాలని ప్రతిపాదన ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో పెట్టనున్నారు. ఈ తీర్మానం తెలంగాణ అసెంబ్లీలో చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి బీజేపీని కూడా ఇరుకున పెట్టే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనపడు?ది. ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయస్సును 21 ఏళ్లకు కుదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో యువ నాయకులకు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు తెచ్చేలా ఒత్తిడి తెచ్చే వ్యూహంలో రేవంత్ రెడ్డి ఉన్నారు. యువత ఆలోచనలకు అనుగుణంగా రాజకీయ వ్యూహాలు అమలు చేయడం ఇప్పుడు తెలంగాణలో రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే కాకుండా దేశంలోని యువత మొత్తాన్ని కాంగ్రెస్ వైపు మళ్లించి వచ్చే ఎన్నికల నాటికి దేశంలోకాంగ్రెస్ పార్టీకి దగ్గర చేయాలన్న స్ట్రాటజీ రేవంత్ చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఇరుకున పెట్టేందుకు ఇది మరింత ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.

## నాంపల్లి టూ లక్డీ కపూల్ వై ఆకారంలో బ్రిడ్జి

హైదరాబాద్, ఆగస్టు 6, హైదరాబాద్ నడిబొడ్డున ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ నిర్మాణం కానుంది. నాంపల్లి–లక్డీకాపూల్ మార్గంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా వై ఆకారంలో కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి హెచ్‌ఎండీఏ డీపీఆర్ రెడీ చేస్తోంది. 1.45 కిలోమీటర్ల పొడవుతో 3 లేన్ల వన్‌వే ఫ్లైఓవర్‌ను అసెంబ్లీ వెనుక నుంచి నిర్మించనుండగా.. లక్డీకాపూల్ వద్ద ఇది మాసబ్‌ట్యాంక్, ఖైరతాబాద్ వైపులకు విడిపోయేలా రూపకల్పన చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర కోర్ ఏరియాలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉందిహైదరాబాద్ నగరంలో అత్యంత రద్దీగా ఉండే నాంపల్లి–లక్డీకాపూల్ మార్గంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కోర్ సిటీలో వై ఆకారంలో కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తుది దశకు చేరుకుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) రూపొందిస్తున్న ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ ఫ్లైఓవర్ నాంపల్లిలోని సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ సమీపం నుంచి పబ్లిక్ గార్డెన్, అసెంబ్లీ వెనుక భాగం మీదుగా రైల్వే ట్రాక్ వెంట లక్డీకాపూల్ వరకు నిర్మించనున్నారు. మొత్తం 1.45 కిలోమీటర్ల పొడవుతో మూడు లేన్ల వన్‌వే ఫ్లైఓవర్‌గా దీన్ని డిజైన్ చేస్తున్నారు. లక్డీకాపూల్ చేరుకున్న తర్వాత ఫ్లైఓవర్ 2 మార్గాలుగా విడిపోయి వై ఆకారాన్ని సంతరించుకోనుంది. ఇందులో ఒక శాఖ దాదాపు 400 మీటర్ల మేర 2 లేన్లతో మాసబ్‌ట్యాంక్ వైపు ఇప్పటికే ఉన్న ఫ్లైఓవర్‌కు అనుసంధానం కానుండగా.. మరో శాఖ సుమారు 530 మీటర్ల మేర 2 లేన్లతో ఖైరతాబాద్ వైపు రోడ్డుకు కలుస్తుంది.

దీంతో నాంపల్లి నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ఆగకుండా నేరుగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం నాంపల్లి–లక్డీకాపూల్ మార్గంలో 3 ప్రధాన ట్రాఫిక్ సిగ్నళ్లు ఉండటంతో రోజంతా తీవ్ర ట్రాఫిక్ నెలకొంటోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల సమయంలో ట్రాఫిక్ ఆంక్షల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్ నిర్మాణం ట్రాఫిక్ ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుందని అధికారులు భావిస్తున్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి ట్రాఫిక్ అంచనాల కోసం ప్రత్యేక కన్సల్టెన్సీ సంస్థతో సర్వే నిర్వహించగా.. ప్రస్తుతం టోపోగ్రఫీ సర్వే తుది దశలో ఉంది. ఫిల్లర్ల నిర్మాణం, డౌన్ ర్యాంపులు, ప్రభుత్వ భూముల అవసరం, రైల్వే అనుమతులు, అంచనా వ్యయం వంటి అంశాలతో కూడిన డీపీఆర్‌ను త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే నాంపల్లి, లక్డీకాపూల్, మాసబ్‌ట్యాంక్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# సిటలో 56 శాతమే పూర్తయిన డిజిటైజేషన్

హైదరాబాద్, ఆగస్టు 6 తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలానికి దారితీసింది. 2002 నాటి ఓటర్ల డేటాబేస్, జీహెచ్ఎంసీ డోర్ నంబర్లు, ఆధార్ ఆధారిత మ్యాపింగ్ ప్రక్రియలో చోటుచేసుకున్న వ్యత్యాసాల కారణంగా దాదాపు 10 శాతం మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి గల్లంతయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఫారమ్‌ల డిజిటైజేషన్ మందకొడిగా సాగుతుండటం, అసెంబ్లీ నియోజకవర్గాల వ్యాప్తంగా లక్షలాది మందికి బిఎల్వోల ద్వారా నోటీసులు రావడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ డేటా క్రోడీకరణ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చివరి క్షణంలో ఫ్యామిలీ సర్టిఫికెట్లు, వారసత్వ ధ్రువీకరణలను వేగంగా జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. తెలంగాణ ఐటీ , రెవెన్యూ యంత్రాంగం ద్వారా మీ-సేవ కేంద్రాల్లో ఈ సర్టిఫికెట్లను అందుబాటులోకి తెచ్చినప్పటికీ, దరఖాస్తు చేసుకున్న ఓటర్లు ప్రాసెస్ పూర్తి కాక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అత్యధికంగా ఓట్ల తొలగింపు నోటీసులు రావడం, డిజిటైజేషన్ నమోదు కేవలం 56 శాతానికే పరిమితం కావడం నగర జనాభాను తీవ్ర అయోమయంలోకి నెట్టిందిఈ తీవ్ర విమర్శలు మరియు క్షేత్రస్థాయి విఫలతలపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు బూత్ లెవెల్ ఏజెంట్లతో అత్యవసర సమావేశాలు నిర్వహించారు. ఓటర్ల ఓట్లను సక్రమంగా నమోదయ్యేలా చూడటంలో పర్యవేక్షణ లోపించిందని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్ల హక్కులకు భంగం కలగడం సరికాదని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు , నాయకుల పనితీరుపై హైకమాండ్ క్లాస్ తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు కొన్ని కీలక నియోజకవర్గాల్లో పక్కా వ్యూహంతో కుట్రలు జరుగుతున్నాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బలమున్న సాంప్రదాయ ఓటర్లను, బహుజన, మైనారిటీ , నిరుపేద ఓటర్లను లక్ష్యంగా చేసుకుని విపక్షాలు, కొన్ని వర్గాలు కుట్రపూరితంగా పేర్లు తొలగించేలా బిఎల్వోల స్థాయిలోనే తప్పుడు రికార్డులు క్రియేట్ చేస్తున్నారని రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు అలర్ట్‌గా ఉండాలని, ఏ ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా పోకుండా కాపాడుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో నెలకొన్న ఈ ప్రత్యేక పరిస్థితులు, హైదరాబాద్ నగరంలో నత్తనడకన సాగుతున్న ప్రాసెస్, క్షేత్రస్థాయి ఫిర్యాదులతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. తెలంగాణలో సర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సేకరణ డెడ్‌లైన్‌ను ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రత్యేక షెడ్యూల్‌ను సవరించింది. కేంద్ర సీఈవో కార్యదర్శి నవీన్ కుమార్ స్వయంగా హైదరాబాద్ వచ్చి డోర్-టు-డోర్ సర్వేను, నియోజకవర్గాల వారీ డేటాను రీ-వెరిఫై చేయాల్సిందిగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఈ ఓటర్ల డేటా సమరం తెలంగాణ రాజకీయంలో కాంగ్రెస్ , ప్రతిపక్షాల మధ్య సరికొత్త వేడిని రగిల్చింది. ప్రభుత్వం అందిస్తున్న ఫ్యామిలీ సర్టిఫికెట్ల సహాయంతో తొలగించిన ఓటర్లు తమ హక్కును తిరిగి పొందుతారా లేదా ముసాయిదా జాబితా నాటికి భారీ స్థాయిలో ఓట్ల కోత తప్పదా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# కేబినెట్ విస్తరణ కర్ణాటక ఎఫెక్ట్

హైదరాబాద్, ఆగస్టు 6 పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు, ఆ తదుపరి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కాంగ్రెస్ హైకమాండ్‌కు మాత్రమే కాకుండా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఒక కీలకమైన పాఠాన్ని నేర్పుతోంది. ముఖ్యమంత్రిగా డి.కె. శివకుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చేపట్టిన కేబినెట్ విస్తరణలో కొత్తవారికి, యంగ్ లీడర్లకు అవకాశం కల్పిస్తూ 19 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నప్పటికీ, బెర్త్‌లు దక్కని సీనియర్ ఎమ్మెల్యేలు రాజీనామా బాట పట్టడం కర్ణాటక కాంగ్రెస్‌లో తీవ్ర అలజడి సృష్టించింది.

సీనియర్లు, మాజీ మంత్రులు బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కడమే కాక, ఎమ్మెల్యే పదవులకూ వీడ్కోలు పలికే వరకు పరిస్థితి దాటిపోవడంతో.. వారిని చల్లార్చేందుకు నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ ఛైర్మన్ గిరీలతో సర్దుబాటు చేసేందుకు అధిష్ఠానం తీవ్ర కసరత్తు చేయాల్సి వస్తుంది. కర్ణాటక పరిణామాలను అత్యంత సమీపంగా పరిశీలించిన తర్వాత, తెలంగాణలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ , రేవంత్ రెడ్డి ఉవని జి ఆశయాలకు అనుగుణంగా చేయాలనుకుంటున్న మార్పులపై అధిష్ఠానం ఆలోచనా విధానం పూర్తిగా మారింది. తెలంగాణలో ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీగా ఉన్న బెర్త్‌ల భర్తీతో పాటు, కొందరు మంత్రుల శాఖల మార్పు లేదా కుదింపుపై ప్రచారం జరుగుతున్న తరుణంలో.. కర్ణాటక తరహా అసమ్మతి సెగలు హైదరాబాద్‌లో రగులుకోకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యలు అవసరమని రేవంత్ రెడ్డి గ్రహించారని అనుకోవచ్చు. తెలంగాణ కాంగ్రెస్‌లోనూ సీనియర్లు, సీనియర్ రీజినల్ లీడర్లు కేబినెట్ బెర్త్‌ల కోసం తీవ్రస్థాయిలో పోటీపడుతున్నారు. రెడ్డి, బిసి, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ సామాజిక వర్గాల నుంచి అనేకమంది ఆశావహులు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ ముమ్మరం చేశారు. రేవంత్ రెడ్డి తన నిర్ణయాల్లో యువ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నప్పటికీ, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లను పూర్తిగా పక్కనబెడితే కర్ణాటకలో మాదిరిగానే ఎమ్మెల్యేల తిరుగుబాటు లేదా సహాయ నిరాకరణ పెరిగే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వినిపిస్?తంది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి అండ్ టీమ్ సామాజిక సమతుల్యత + కాంపెన్సేషన్ ప్యాకేజీ వ్యూహాన్ని తెరపైకి తెస్తున్నారు. కేవలం కేబినెట్ బెర్త్‌లు ఇవ్వడమే కాకుండా, పదవులు రాని ముఖ్య నేతలకు ముందే స్పష్టత ఇచ్చి, వారికి పవర్ ఫుల్ నామినేటెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు, జిల్లా ఇన్‌ఛార్జ్ బాధ్యతలు, లేదా ప్రభుత్వ సలహాదారు పాత్రలను ఆఫర్ చేయడం ద్వారా ముందస్తుగానే అసంతృప్తికి చెక్ పెట్టాలని భావిస్తున్నారు. సర్దుబాటు ప్రక్రియ కేబినెట్ విస్తరణకు ముందే పూర్తయితే, ప్రమాణ స్వీకారం రోజున డ్రామాలు జరగకుండా నివారించవచ్చనేది కాంగ్రెస్ ప్లాన్. అంతేకాకుండా, సామాజిక సమీకరణల పరంగా ఉమ్మడి జిల్లాల ప్రాతినిధ్యాన్ని దెబ్బతీయకుండా జాగ్రత్త పడుతున్నారు. ఉదాహరణకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల మధ్య కాంబినేషన్ దెబ్బతింటే అది ప్రభుత్వ స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది.కర్ణాటకలో డి.కె. శివకుమార్ ఓపిక పడితే అవకాశాలు వస్తాయి అని సర్దిచెప్పాల్సి వచ్చిన పరిస్థితిని తెలంగాణలో రాకుండా చూడాలంటే.. విస్తరణ రోజునే ఎవరికి ఏ పదవి లభిస్తుందో స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించడం ఒక్కటే సరైన మార్గమని ఏఐసీసీ భావిస్తోంది. కర్ణాటక కేబినెట్ విస్తరణ గందరగోళం తెలంగాణ కాంగ్రెస్ పాలనకు ఒక ముందస్తు హెచ్చరిక లా పనిచేసింది. కేవలం కొత్తవారికి అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాకుండా, పార్టీ పాతకాపులను గౌరవిస్తూ, రాజీనామాల వేడి తగ్గించే సమగ్ర ప్యాకేజీతోనే రేవంత్ రెడ్డి తన కేబినెట్ విస్తరణను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

# సిటీలో ఈవీ చార్జింగ్ సిస్టమ్

హైదరాబాద్, ఆగస్టు 6 భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రభుత్వాలు సబ్సిడీలతో ప్రోత్సహిస్తున్నప్పటికీ, ప్రధాన రహదారులు, హైవేలపై ఛార్జింగ్ స్టేషన్ల కొరత ఈవీ వినియోగదారులకు పెద్ద సవాలుగా మారింది. దీనికి పరిష్కారంగా తెలంగాణలో దేశంలోనే తొలిసారిగా ఇథనాల్ ఆధారిత ఈవీ ఛార్జింగ్ సిస్టమ్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ప్రారంభించారు. సాంప్రదాయ విద్యుత్ గ్రిడ్‌పై ఆధారపడకుండా పనిచేసే ఈ సాంకేతికత, దేశీయ క్లీన్ ఎనర్జీ రంగానికి, బయోఫ్యూయల్ వినియోగానికి సరికొత్త దిశను చూపిస్తోంది.సాధారణ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ల నిర్వహణకు హై-వోల్టేజ్ పవర్ గ్రిడ్లు, విస్తృత విద్యుత్ కనెక్షన్లు అవసరం ఉంటుంది. కానీ ఈ కొత్త 150ఎచి ఫాస్ట్ ఛార్జింగ్ సిస్టమ్ ఇథనాల్‌ను ఇంధనంగా వాడుకుని అక్కడికక్కడే విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఆ విద్యుత్‌తో వాహనాల బ్యాటరీలను అత్యంత వేగంగా ఛార్జ్ చేస్తుంది. దీనివల్ల భారీ పవర్ గ్రిడ్లతో లేదా విద్యుత్ లైన్లతో సంబంధం లేకుండా ఛార్జింగ్ సేవలు అందిస్తుంది.సాధారణ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల సమీకరణ, ట్రాన్స్‌మిషన్ లైన్లు, ప్రభుత్వ అనుమతులు, ట్రాన్స్‌ఫార్మర్ల అమరికకు నెలల సమయం పడుతుంది. అయితే ఈ ఇథనాల్ మొబైల్ ఛార్జింగ్ యూనిట్‌ను కేవలం 72 గంటల్లో (మూడు రోజుల్లో) ఎక్కడైనా సిద్ధం చేయవచ్చని కంపెనీ తెలిపింది. దీనివల్ల ప్రాథమికన్ఫ్రాస్ట్రక్చర్ ఖర్చు మరియు సమయం దాదాపు 50 శాతం వరకు తగ్గుతాయి. హైవేలపై ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించడానికి ఎంతో ఉపయోగపడుతుంది.ఈ వినూత్న సాంకేతికత వల్ల దేశీయ వ్యవసాయ రంగానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గొప్ప ప్రయోజనం చేకూరనుంది. ఇథనాల్‌ను చెరకు, మొక్కజొన్న, వ్యవసాయ వ్యర్థాల నుంచి తయారు చేస్తారు కాబట్టి, దీని వినియోగం పెరిగితే రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా పంటలకు మంచి ధర దక్కుతుంది. అలాగే ముడి చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటం తగ్గి, భారీగా విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందివిద్యుత్ అందుబాటులో లేనప్పుడు వాడే డీజిల్ జనరేటర్ల కంటే ఈ ఇథనాల్ సిస్టమ్ అత్యంత పర్యావరణ అనుకూలమైనది. ఇది కార్బన్ ఉద్గారాలను దాదాపు 80 శాతం వరకు తగ్గిస్తుంది. వాహనంపై సులభంగా తరలించగల ఈ మొబైల్ ఛార్జర్, హైవేలపై అత్యవసర పరిస్థితుల్లో బ్యాటరీ ఖాళీ అయిన కార్లకు అక్కడికక్కడే ఛార్జింగ్ సేవలు అందించి ఆదుకుంటుంది. మొత్తానికి ఈ ఇథనాల్ ఛార్జింగ్ పరిజ్ఞానం గ్రీన్ మొబిలిటీ, భారతీయ వ్యవసాయ రంగాలలో ఒక విప్లవాత్మక మార్పుగా నిలవనుంది.సాధారణంగా ఫాస్ట్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ను నడపడానికి భారీ పవర్ గ్రిడ్, హై-వోల్టేజ్ విద్యుత్ కనెక్షన్ అవసరమని తెలుస్తోంది. తెలంగాణలో ప్రవేశపెట్టిన ఈ 150ఎచి ఫాస్ట్ ఈవీ ఛార్జర్ ఈ పాత పద్ధతికి పూర్తిగా స్వస్తి పలుకుతుంది. ఈ సిస్టమ్ లోపల ఇథనాల్ నుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఒక ప్రత్యేక యంత్రం అమర్చి ఉంటుంది. ఈ యంత్రం మొదట బయోఫ్యూయల్ అంటే ఇథనాల్‌ను ఉపయోగించి అక్కడికక్కడే విద్యుత్‌ను తయారు చేస్తుంది. ఆ తర్వాత అలా ఉత్పత్తి చేసిన విద్యుత్‌తో వాహనాల బ్యాటరీలను ఛార్జ్ చేస్తుంది. అంటే ఇది వాహనానికి లభించే విద్యుత్ సోర్స్ మారుస్తుంది, దీనివల్ల గ్రిడ్ తో ఉండే సమస్య తీరుతుంది.

# ఎయిర్ పోర్ట్ ఎఫెక్ట్...
## ఆ 30 గ్రామాలకు కనెక్టివిటీ కట్

అదిలాబాద్, ఆగస్టు 6 ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం భూసేకరణలో అనుకుంట ప్రధాన రహదారి కూడా చేరనుండటంతో 30 గ్రామాలకు కనెక్టివిటీ లేకుండా పోతుంది. దీంతో ప్రత్యామ్నాయంగా కచికంటి మీదుగా కొత్త బైపాస్ నిర్మించనున్నారు. 66 అడుగుల వెడల్పుతో రూపొందనున్న ఈ రహదారి కోసం ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. బంగారుగూడ, కచికంటి మీదుగా జిల్లా కేంద్రానికి సులభంగా చేరుకునేలా ఈ మార్గాన్ని అభివృద్ధి చేయనున్నారు. విమానాశ్రయ నిర్మాణం కారణంగా రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నారు.ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణంతో జిల్లాలో రహదారి వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. విమానాశ్రయం కోసం చేపట్టనున్న భూసేకరణలో ప్రస్తుతం వేలాది మంది వినియోగిస్తున్న అనుకుంట ప్రధాన రహదారి కూడా చేరనుండటంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుపై దృష్టి సారించారు. దాదాపు 30 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా కొత్త బైపాస్ రహదారిని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ పట్టణం నుంచి ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని కచికంటి గ్రామానికి వెళ్లేందుకు శ్రీరాంకాలనీ, కుమ్మరివాడ, విమానాశ్రయ స్థలానికి ఆనుకుని ఉన్న ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ మీదుగా ప్రయాణిస్తున్నారు. విమానాశ్రయ నిర్మాణంతో ఈ మార్గం మూసివేయబడే అవకాశం ఉండటంతో కచికంటి నుంచి బంగారుగూడ ప్రధాన రహదారిని అనుసంధానించే కొత్త రహదారిని నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం కచికంటి గ్రామ సమీపంలో కొత్త బైపాస్ నిర్మించి, అక్కడ అవసరమైన భూసేకరణ చేపట్టనున్నారుకొత్త రహదారిని 66 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ మార్గం ద్వారా బంగారుగూడ, కచికంటి మీదుగా ఆదిలాబాద్ పట్టణానికి సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుంది. దీంతో విమానాశ్రయ నిర్మాణం వల్ల కలిగే రవాణా ఇబ్బందులు తగ్గడంతో పాటు భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ఈ రహదారిని రూపొందిస్తున్నారు. ఆదిలాబాద్ మండలంలోని యాపల్‌గూడ, రాముల్‌గూడ, కొత్తగూడ, యశ్వంత్‌గూడ, మత్తడిగూడ, బూర్నూర్, అడ్డగుట్ట, శివఘాట్, కుంభఝురి, టాక్లీ గ్రామాలతో పాటు సాత్నాల మండలంలోని రామాయి, జాముల్‌ధరి, న్యూరాంపూర్, సాత్నాల, సుందరగిరి, మాంగూర్ల, కాన్పమేడిగూడ, మేడిగూడ, జామ్ని, మారుగూడ, తోయగూడ, సైద్‌పూర్, సహేజ్, సాంగ్వి, జామ్డ గ్రామాల ప్రజలు నిత్యం ఈ దారినే వినియోగిస్తున్నారు. అదేవిధంగా గాదిగూడ మండలంలోని పరస్వాడ, లోకారి, గాదిగూడ గ్రామాల ప్రజలు కూడా జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి ఈ మార్గంపైనే ఆధారపడుతున్నారు.ఇవే కాకుండా ఆదిలాబాద్ అర్బన్ పరిధిలోని బంగారుగూడ, అనుకుంట గ్రామాల ప్రజలకు కూడా ఇదే ప్రధాన రహదారి. నార్నూర్, గాదిగూడ మండలాల్లోని మరికొన్ని గ్రామాల వాసులు కూడా ఆదిలాబాద్‌కు రావడానికి ఈ దారినే ఎక్కువగా ఉపయోగిస్తుండటంతో రోజూ ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలతో ఈ మార్గం రద్దీగా ఉంటుంది. విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా అనుకుంట ప్రాంతం చుట్టూ ఉన్న వ్యవసాయ భూములను ప్రభుత్వం సేకరించనుంది. దీంతో ఖానాపూర్ సమీపంలోని అనుకుంట మలుపు నుంచి అనుకుంట గ్రామం వరకు ఉన్న ప్రస్తుత రహదారి విమానాశ్రయ పరిధిలోకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ప్రత్యామ్నాయ రాకపోకలు కల్పించేందుకు కొత్త రహదారి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంది.

# నిలిపిన ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆటో.. ఇద్దరికి గాయాలు
## తోలగంగనపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం
## రిమ్స్‌కు క్షతగాత్రుల తరలింపు



కమలాపురం వల్లూరు మండల పరిధిలోని తోలగంగనపల్లి గ్రామ సమీపంలో కడప – తాడిపత్రి జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు..స్థానికుల వివరాల ప్రకారం. కడప వైపు నుంచి ఖాళీ రాళ్ల ట్రాక్టర్ ఎర్రగుంట్ల దిశగా ప్రయాణిస్తుండగా, తోలగంగనపల్లి సమీపంలో రోడ్డుపై ట్రాక్టర్‌ను నిలిపినట్లు తెలిసింది. ఆ సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు సమాచారం..అదే సమయంలో కడప నుంచి కూరగాయలు లోడ్ చేసుకుని, కొంతమంది ప్రయాణికులతో కమలాపురం వైపు వెళ్తున్న ఆటో, ముందుగా నిలిపి ఉన్న ట్రాక్టర్ వెనుక భాగాన్ని ప్రమాదవశాత్తు ఢీకొట్టింది..ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగం పూర్తిగా దెబ్బతినగా, ఆటోలో ఉన్న కూరగాయలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు..స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు..

# జయశంకర్ సార్ వర్ధంతి
## నివాళులర్పించిన కేటీఆర్



మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్లోని అయన విగ్రహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూల మాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, సురభి వాణీదేవి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా, గండ్ర వెంకటరమణ, బానోత్ శంకర్ నాయక్, కోరుకంటి చందర్, మెతుకు ఆనంద్, బిగాల గణేష్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు

# రాజమండ్రిలో మెడికల్ విద్యార్థినిపై కారు ఎక్కించిన దారుణం

రాజమండ్రి ఏవీ అప్పారావు రోడ్డు ప్రసాదిత్యా మాల్ వద్ద పార్కింగ్ వివాదంలో జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ విద్యార్థిని ప్రియాంక (28)పై నామవరానికి చెందిన ఇద్దరు యువకులు కారు ఎక్కించారు. తీవ్రంగా గాయపడిన బాధితురాలు హైదరాబాద్ ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్ కాగా, మద్యం మత్తులో ఈ దారుణానికి పాల్పడిన నిందితులను ప్రకాష్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రేవంత్ రెడ్డి చేస్తున్న ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు.. తెలంగాణకు దక్కిందేమిటి – కేటీఆర్

**ఢిల్లీ సామంతులు కాదు.. తెలంగాణ స్వతంత్రులు కావాలి**
**75 ఢిల్లీ టూర్లు.. తెలంగాణకు తెచ్చిందేమిటి?**
**తెలంగాణ ప్రయోజనాలు ఢిల్లీ చేతుల్లో బందీ**
**యాచించి కాదు.. శాసించే నాయకత్వమే తెలంగాణకు అవసరం**
**తెలంగాణకు దిక్సూచి జయశంకర్**
**'యాచించి కాదు.. శాసించి తెలంగాణ'.. జయశంకర్ బోధన**
**జయశంకర్ ఆశయాలే బీఆర్ఎస్‌కు మార్గదర్శకం**
**కేసీఆర్‌తోనే తెలంగాణ సాధ్యమని గట్టిగా నమ్మిన జయశంకర్**
**జయశంకర్‌కు నిజమైన నివాళి.. తెలంగాణను మళ్లీ కేసీఆర్ చేతిలో పెట్టడమే**
**ఢిల్లీకి సామంతుల్లా మారొద్దు.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాలి: కేటీఆర్**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్: తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ ముందు తాకట్టు పెట్టే రాజకీయాలు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేయడంపై తీవ్ర విమర్శలు చేశారు.

ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి 32 నెలల్లో 75 సార్లు ఢిల్లీకి వెళ్లారని, దాదాపు ప్రతి 13 రోజులకు ఒకసారి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. "ఢిల్లీకి సామంతులు కాకుండా స్వతంత్రులు కావాలి" అని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఆయన ఎప్పుడూ చెప్పేవారని పేర్కొన్నారు.

తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఏపీ ప్రభుత్వం తెలంగాణకు చెందిన ఏడు ప్రాజెక్టులను రద్దు చేయాలని ప్రయత్నిస్తోందని, జీఆర్ఎంబీ ద్వారా జరుగుతున్న అన్యాయాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు ఇప్పటికే ఆధారాలతో వివరించారని చెప్పారు. ఢిల్లీ పార్టీల చేతుల్లో తెలంగాణ మళ్లీ తల్లడిల్లుతోందని, తెలంగాణ కోసం పుట్టిన నిఖార్సయిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.

పార్లమెంట్‌లో ఒక బీజేపీ ఎంపీ తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చినా, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ, అప్పులు, అభివృద్ధి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ మిగులు రాష్ట్రమని బీపీఆర్ విఠల్ అధ్యయనాలు నిరూపించాయని, నీళ్లు, నిధులు పుష్కలంగా ఉన్నా ప్రభుత్వం వాటిని వినియోగించలేకపోతోందన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు శాశ్వత శత్రువని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేస్తూ, తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.జయశంకర్ ఆశయాలే తెలంగాణకు దిక్సూచి.. కేసీఆర్‌తోనే రాష్ట్ర సాధన సాధ్యమైందన్న కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ ఆశయాల సాధనే ఆయనకు అందించే నిజమైన నివాళి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

జయశంకర్ సార్‌తో పదేళ్ల పాటు కలిసి పనిచేసే అదృష్టం తనకు దక్కిందని కేటీఆర్ తెలిపారు. ఆయన ఒక ఎన్‌సైక్లోపీడియా, గొప్ప ఉపాధ్యాయుడని కొనియాడారు. కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా భావించిన జయశంకర్ సార్, ఆయనకు గాడ్ ఫాదర్‌లా మార్గనిర్దేశనం చేశారని చెప్పారు.

స్వయం సమృద్ధి, ఆత్మగౌరవం, స్వయం పాలన అనే మూడు దశల ద్వారా తెలంగాణ సమాజాన్ని జయశంకర్ సార్ విశ్లేషించారని, పాలమూరు వెనుకబాటుతనాన్ని కూడా అదే కోణంలో వివరించారని అన్నారు. 2006, 2008 ఉప ఎన్నికల సమయంలో ఉద్యమానికి భావజాల వ్యాప్తి, ఆందోళన, డెమోక్రటైజేషన్ అనే మూడు పార్శ్వాలు ఉన్నాయని జయశంకర్ సార్ చెప్పారని గుర్తు చేశారు. "యాచించి కాదు.. శాసించి తెలంగాణ సాధించాలి" అనే ఆలోచనను కేసీఆర్‌లో నూరిపోసిన వ్యక్తి ఆయనేనన్నారు.

2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించిన రోజు జరిగిన సంఘటనలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అరెస్టు, హన్మకొండలో ధర్నా, జయశంకర్ సార్ ఇంటికి వెళ్లిన ఘటనలు తన జీవితంలో భావోద్వేగ క్షణాలని చెప్పారు. "ఉద్యమం భాస్వరంలా మండుతుంది.. తెలంగాణ తప్పక వస్తుంది" అని జయశంకర్ సార్ తమకు ధైర్యం చెప్పారని, శ్రీకాంతాచారి వంటి అమరవీరుల త్యాగాలతో ఉద్యమం విజయవంతమైందన్నారు.

ఢిల్లీలో జాతీయ మీడియాకు తెలంగాణ చరిత్రను, హైదరాబాద్ రాష్ట్ర ప్రత్యేకతను, ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులను, ఆంధ్ర-- తెలంగాణ విలీనానికి గల కారణాలను జయశంకర్ సార్ ఆధారాలతో వివరించే వారని తెలిపారు. We are not fighting for a new State... We are fighting to restore a Stateμμ అనే ఆయన మాటలు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.కేసీఆర్‌తోనే తెలంగాణ సాధ్యమని జయశంకర్ సార్ బలంగా నమ్మేవారని, తెలంగాణ ప్రజలను చిన్నబుచ్చే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించేవారని కేటీఆర్ అన్నారు. జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం బీఆర్ఎస్ నిరంతరం పనిచేస్తుందని, తెలంగాణను మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.




# పాకిస్తాన్ యొక్క న్యూక్లియర్ ఆర్సెనల్ అండ్ ది షాడో ఆఫ్ రాడికలైజేషన్: వాట్ రెనే నాబా యొక్క కొత్త పుస్తకం మనల్ని హెచ్చరించింది

UN హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ యొక్క 62వ సెషన్‌లో జెనీవాలో జరిగిన ఒక ప్యానెల్ చర్చలో, VE అనుభవజ్ఞుడైన జర్నలిస్ట్ రచించిన మరియు ఆసియా యొక్క ఆవిర్భావం నుండి ఆసియా యొక్క అసౌకర్యమైన కానీ అవసరమైన సంభాషణలో ఒక కొత్త పుస్తకం కేంద్రంగా కనిపించింది. భౌగోళిక రాజకీయ విశ్లేషకుడు రెనే నాబా, AFP (ఏజెన్స్ ఫ్రాన్స్-ప్రెస్) దౌత్య సేవలో అరబ్-ముస్లిం డెస్క్ మాజీ అధిపతి. విఫలమైన పదకొండవ NP (న్యూక్లియర్ నాన్-ప్రొలిఫరేషన్ ట్రీటీ) సమీక్షా సమావేశం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఆపరేషన్ సిందూర్ తర్వాత తాజా భారత పాకిస్తాన్ ఉద్రిక్తతలు మరియు ఇటీవలి ఇరాన్-ఇజ్రాయెల్-యుఎస్ వివాదం నేపథ్యంలో జరిగిన ఈ కార్యక్రమం పుస్తకం యొక్క హెచ్చరికలను అందించింది. స్పష్టమైన ఆవశ్యకత.

NABA యొక్క వాదన యొక్క గుండెలో ఒక ఇబ్బందికరమైన కలయిక ఉంది: పాకిస్తానీ సమాజం యొక్క పెరుగుతున్న రాడికలైజేషన్, దాని సైన్యంలోని విభాగాలలో సైద్ధాంతిక చొచ్చుకుపోయే సంకేతాలు మరియు తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ (TTP) వంటి సాయుధ సమూహాల పట్టుదల అన్నీ అణ్వాయుధాలు ఉన్న దేశంలో ఆవిష్కృతం. NABA వీటిని ప్రత్యేక సంక్షోభాలుగా పరిగణించదు. అతను వాటిని ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన భద్రతా సమస్యగా పరిగణిస్తాడు మరియు ఈ ఫ్రేమింగ్ పుస్తకానికి దాని శక్తిని ఇస్తుంది.

NABA యొక్క కేంద్ర పరిశీలన, పుస్తకంలో స్పష్టంగా అందించబడింది, సురక్షితమైన అణు మౌలిక సదుపాయాల గురించి పాకిస్తాన్ యొక్క వాదనలు క్షీణిస్తున్న అంతర్గత ప్రకృతి దృశ్యంతో పాటు అసౌకర్యంగా కూర్చుంటాయి, అతను నాలుగు అంశాలను ఎత్తి చూపాడు, కలిసి, ప్రమాదాన్ని పదును పెట్టింది: సాధారణ పాకిస్థానీలలో పెరుగుతున్న రాడికలైజేషన్: సాయుధ దళాలలో కొందరు వీటిని పంచుకునే అవకాశం సానుభూతి; TTP వంటి సమూహాల యొక్క నిరంతర కార్యాచరణ బలం; మరియు ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్ పాలన తిరిగి వచ్చింది, ఇది అటువంటి నెట్‌వర్క్‌లకు పక్కనే ఉన్న అభయారణ్యం పునరుద్ధరించబడింది. ఈ నలుగురిలో ఏదీ, దానికదే నిర్వహించబడదు. కలిసి అల్లిన, NABA సూచిస్తుంది, అవి అణు రాజ్యానికి హామీ ఇవ్వాల్సిన రక్షణల యొక్క నెమ్మదిగా కోతను సూచిస్తాయి.

బహుశా పుస్తకంలో నడుస్తున్న అత్యంత ఆందోళనకరమైన థీమ్ ఇన్‌సైడర్ రాడికలైజేషన్ అని పిలవబడవచ్చు. చెక్‌పాయింట్‌పై మిలిటెంట్ దాడి అనేది కనిపించే, కలిగి ఉండే సంఘటన. అణు స్థాపనలోని ఒక అధికారి తీవ్రవాద ప్రపంచ దృక్పథాన్ని నిశ్శబ్దంగా గ్రహించాడు.

NABA యొక్క విశ్లేషణ ఇక్కడే నిజమైన దుర్బలత్వం ఉందని సూచిస్తుంది, ఎందుకంటే ఒక రాజీపడిన వ్యక్తి చేయగలడు. సూత్రప్రాయంగా, నిర్లక్ష్యం, సానుభూతి లేదా ఉద్దేశపూర్వకంగా సులభతరం చేయడం ద్వారా బాహ్య దాడి చేసేవారు ఎవరూ చేయలేని తలుపులను తెరవండి.

పుస్తకం యొక్క చాలా వివరణాత్మకమైనది శక్తి దాని చారిత్రక పరిధి నుండి వస్తుంది. 1970ల చివరలో మరియు 1980లలో జనరల్ జియా-ఉల్-హక్ యొక్క ఇస్లామీకరణ డ్రైవ్‌లో NABA నేటి సంక్షోభాన్ని గుర్తించింది, మదర్సాలు కొన్ని వందల నుండి పదివేల వరకు గుణించినప్పుడు, పాఠ్యాంశాలు ముందువైపుకు మార్చబడ్డాయి. జిహాద్, మరియు ఇస్లామిక్ సెమినరీలు తరువాతి మిలిటెన్సీకి సైద్ధాంతిక బీజాంశంగా మారాయి. ఇది యాదృచ్ఛిక మతపరమైన పునరుజ్జీవనం కాదు, కానీ భారతదేశంతో పాకిస్తాన్ యొక్క ప్రాక్సీ పోటీని మరియు ఆఫ్ఘనిస్తాన్‌లో దాని వ్యూహాత్మక లోతును అనుసరించడానికి రూపొందించబడిన రాష్ట్ర విధానం యొక్క గణన సాధనం. సోవియట్ వ్యతిరేక ఆఫ్ఘన్ జిహాద్ సమయంలో అమెరికన్ మరియు సౌదీ మద్దతుతో నిర్మించిన అదే అవస్థాపన, పదివేల మంది యోధులకు శిక్షణ ఇచ్చింది, దీని నెట్‌వర్క్‌లు తరువాత ఆఫ్ఘన్ తాలిబాన్‌గా పరిణామం చెందుతాయి మరియు చివరికి TTP కూడా 2007లో ఏర్పడింది. నాబా యొక్క ఉద్దేశ్యం కేవలం చారిత్రక బుక్ కీపింగ్ కాదు. స్వల్పకాలిక వ్యూహాత్మక లక్ష్యాలను అందించడానికి రూపొందించబడిన విధానాలు దీర్ఘకాలిక బెదిరింపులను సృష్టించగలవని ఇది ఒక హెచ్చరిక.

ఈ పుస్తకం సైద్ధాంతిక చొరబాటుతో ప్రారంభమయ్యే పరిణామాల గొలుసును మ్యాప్ చేస్తుంది మరియు చీణ, చెత్త పథంలో, అణు ఆస్తులను రాష్ట్ర స్వాధీనంలో ముగుస్తుంది. దాడులు కొనసాగుతున్నందున విశ్వాసం క్షీణిస్తుంది, రాజకీయాలు అస్థిరపరిచే కొద్దీ పర్యవేక్షణ బలహీనపడుతుంది మరియు తీవ్రవాద నెట్‌వర్క్‌లు తమను తాము కమాండ్ మెషినరీలో మరింత లోతుగా పొందుపరచడానికి స్థలాన్ని కనుగొంటాయి. NABA దీనిని అనివార్యంగా ప్రదర్శించకుండా జాగ్రత్తపడుతుంది, కానీ అతను నిర్దేశించిన క్రమం మనస్సులను ఖచ్చితంగా కేంద్రీకరించడానికి ఉద్దేశించబడింది ఎందుకంటే ప్రతి దశ దాని స్వంతదానిపై ఆమోదయోగ్యమైనది.

నా గెలాక్సీ ఎఫ్41తో శామ్‌సంగ్ ట్రిపుల్ కెమెరా చిత్రీకరించబడింది

పాకిస్తాన్‌పై పూర్తిగా దేశీయ విమర్శల నుండి ఆసియా యొక్క అణ్వాయుధీకరణను వేరు చేసేది ఏమిటంటే, వాటాలు ప్రాంతీయ మరియు ప్రపంచవ్యాప్తంగా ఉండాలనే దాని పట్టుదల. పాకిస్తాన్ యొక్క అణు స్థాపనలో ఒక సంక్షోభం దాని సరిహద్దుల్లో ఉండదు. ఇది దౌత్యపరమైన ఒత్తిడి నుండి అత్యంత తీవ్రమైన దృశ్యాలలో సైనిక సమీకరణ మరియు ఖచీ భద్రతా మండలి చర్య వరకు అంతర్జాతీయ ప్రతిస్పందనలను పొందుతుంది. NABA పాకిస్తాన్ యొక్క దుస్థితిని ఈ క్షణం యొక్క విస్తృత జు విస్తృత ఆందోళనలలో ఉంచుతుంది, ఇందులో నిలిచిపోయిన గ్లోబల్ నాన్-ప్రొలిఫరేషన్ పాలన మరియు ఆసియా అంతటా అణు జ్యామితిని మార్చడం వంటివి ఉన్నాయి, ఆ ప్రాంతం యొక్క స్థిరత్వం ఇప్పుడు ఏ ఒక్క దేశ సరిహద్దులకు మించిన ప్రశ్నలపై ఆధారపడి ఉంటుంది.

పుస్తకం మరియు దాని ప్రారంభానికి సంబంధించిన జెనీవా చర్చ, ఫాటలిజంలో వ్యాయామాలు కాదు. NABA యొక్క సందేశం, ప్యానెల్ ద్వారా ప్రతిధ్వనించబడింది, అతను వివరించిన పథం స్థిరమైనది లేదా తిరిగి పొందలేనిది కాదు. దౌత్యపరమైన నిశ్చితార్థం, మదర్సా సంస్కరణకు మద్దతు లేదా అణు పాలనపై నిరంతర పర్యవేక్షణ ద్వారా ముందస్తు, సమన్వయంతో కూడిన శ్రద్ధ ఇప్పటికీ ఫలితాన్ని మార్చగలదు. ఈ ప్రశ్నలను అంతర్జాతీయంగా కనిపించేలా చేయడంలో, మానవతా సంసిద్ధతకు మద్దతు ఇవ్వడంలో మరియు అణు భద్రతను పూర్తిగా జాతీయ ఆందోళనగా కాకుండా భాగస్వామ్య ప్రపంచ వస్తువుగా రూపొందించడంలో పౌర సమాజం మరియు న్యాయవాద సమూహాలు పాత్ర పోషిస్తాయి.

ఆసియా యొక్క అణ్వకరణ ఒక నేరారోపణగా తక్కువ మరియు మరింత జాగ్రత్తగా వస్తుంది. ఇది పాఠకులను మరియు ప్రత్యేకించి విధాన నిర్ణేతలను, పాకిస్తాన్ యొక్క అధికారిక హామీలను దాటి, దాని అణు స్థాపన క్రింద నడుస్తున్న సైద్ధాంతిక ప్రవాహాలను నిజాయితీగా పరిగణించమని అడుగుతుంది. ఆ జాగ్రత్తను పాటించాలా వద్దా అనేది NABA వివరించిన దృశ్యం కాగితంపై హెచ్చరికగా మిగిలిపోతుందా లేదా వాస్తవానికి సంక్షోభంగా మారుతుందా అని నిర్ణయించవచ్చు.


## గోల్కొండ కోటలో ఘనంగా ఏడవ వారం అమ్మవారి పూజలు

హైదరాబాద్ గోల్కొండ కోటలో ఏడవ వారం అమ్మవారి పూజలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు. ఏడవ వారం కావడంతో గత వారాలతో పోలిస్తే భక్తుల రద్దీ కొంత తగ్గినప్పటికీ, ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, భక్తులు అమ్మవారి దర్శనం కోసం ప్రశాంతంగా బారులు తీరారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, పోలీసులు అవసరమైన ఏర్పాట్లు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఏడవ వారం పూజలు విజయవంతంగా ముగియడంతో గోల్కొండ కోటలో భక్తిపారవశ్యం వెల్లివిరిసింది.

# ఏఐ-ఆధారిత సంపద అర్థ సూత్రం'ను ఆవిష్కరించిన మెలూహా

## వ్యక్తులు తమ ఆర్థిక సామర్థ్యాన్ని మరింత బాగా అర్థం చేసుకోవడానికి దోహదం

బెంగళూరు ఆగస్ట్ 6: 190 దేశాలలో 3 మిలియన్లకు పైగా వినియోగదారులకు సేవలు అందిస్తున్న, బెంగళూరుకు చెందిన ఏఐ-కేంద్రీకృత జ్యోతిష్య వేదిక అయిన మెలూహా, లోతైన సందర్భోచిత ఆర్థిక అంతర్దృష్టులను అందించడానికి వేద జ్యోతిష్యం యొక్క శాశ్వతమైన జ్ఞానాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శక్తితో మిళితం చేసే వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదిక అయిన 'అర్థ సూత్రం'ను ఆవిష్కరించింది.




భారతీయ తత్వశాస్త్రం ప్రకారం, జీవితంలోని నాలుగు ప్రాథమిక లక్ష్యాలలో ఒకటైన శ్రేయస్సు, ప్రయోజనం మరియు భౌతిక సౌభాగ్యాన్ని 'అర్థ' సూచిస్తుంది. ఈ తత్వశాస్త్రం నుండి ప్రేరణ పొంది, జ్యోతిష్యం దృష్టికోణం ద్వారా వ్యక్తులు తమ ఆర్థిక ప్రయాణాన్ని అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి 'అర్థ సూత్రం' రూపొందించబడింది. ఒక వ్యక్తి యొక్క జన్మ చార్ట్, గ్రహ ప్రభావాలు, మరియు సంపద, వృత్తి, అవకాశాలు, మరియు ఆర్థిక సరళికి సంబంధించిన జ్యోతిష్య కలయికలను విశ్లేషించడం ద్వారా, ఈ నివేదిక ప్రతి వినియోగదారుని జీవిత మార్గానికి అనుగుణంగా వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది.

ఒక వ్యక్తి యొక్క బలాలు, అవకాశాలు, మరియు జీవిత చక్రాలను అర్థం చేసుకోవడానికి జ్యోతిష్యాన్ని చాలా కాలంగా ఉపయోగిస్తున్నప్పటికీ, సంక్లిష్టమైన జన్మ చార్ట్లను విశ్లేషించడానికి తరచుగా గణనీయమైన నైపుణ్యం అవసరం. అర్థ సూత్రం, మెలూహా యొక్క సొంత ౠ× ఇంజిన్‌ను ఉపయోగించి, ఆర్థిక ప్రయాణంపై మరింత వ్యక్తిగతీకరించిన అంతర్దృష్టులను పొందడానికి ఈ అంతరాన్ని పూరిస్తుంది, తద్వారా ఇది మరింత అందుబాటులోకి వచ్చి, సులభంగా అర్థమయ్యేలా చేస్తుంది. జ్యోతిష్యాన్ని భర్తీ చేయడానికి బదులుగా, ౠ× ఒక తెలివైన సహాయకుడిగా పనిచేస్తుంది, ఇది పెద్ద ఎత్తున వ్యక్తిగతీకరించిన జ్యోతిష్య మార్గదర్శకత్వాన్ని అందించడాన్ని మెరుగుపరుస్తుంది.

సంపదపై దృష్టి సారించిన జ్యోతిష్య మార్గదర్శకత్వంపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్న తరుణంలో ఈ ప్రారంభం జరిగింది. మెలూహా ప్లాట్‌ఫారమ్‌లో, సంపదకు సంబంధించిన ప్రశ్నలు మొత్తం వినియోగదారుల ప్రశ్నలలో దాదాపు 15% ఉన్నాయి మరియు గత 12 నెలల్లో 50% పైగా పెరిగాయి. ఇది ఆర్థిక ప్రణాళిక, వృత్తిపరమైన అభివృద్ధి, మరియు దీర్ఘకాలిక శ్రేయస్సుపై వ్యక్తిగతీకరించిన అంతర్దృష్టుల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది.

ఎక్కువ మంది వ్యక్తులు ముఖ్యమైన జీవిత నిర్ణయాల కోసం వ్యక్తిగత మార్గదర్శకత్వం కోరుతున్నందున, జ్యోతిష్య శాస్త్రం అనేది స్వీయ-అవగాహన మరియు ఆర్థిక శ్రేయస్సుతో సహా దీర్ఘకాలిక ప్రణాళిక కోసం ఒక సాధనంగా ఎక్కువగా పరిగణించబడుతోంది. ఈ ధోరణి ముఖ్యంగా ఉద్యోగస్తులలో స్పష్టంగా కనిపిస్తోంది. సంపద మార్గదర్శకత్వం కోరే వారిలో 65% మంది 25-44 ఏళ్ల వయస్సు వర్గానికి చెందినవారే. వీరు తమ సంపాదన మరియు సంపదను పెంచుకునే కీలక దశలో ఉండి, ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలను తీసుకోవడానికి వ్యక్తిగత మార్గదర్శకత్వం కోసం ఎక్కువగా చూస్తున్నారు.

ఈ మార్పును గుర్తించి, వినియోగదారులకు వారి సంపద సామర్థ్యం, ??వృత్తిపరమైన అభివృద్ధి మరియు ఆర్థిక సరళిపై అర్థవంతమైన జ్యోతిష్య అంతర్దృష్టులను అందించడానికి మెలూహా 'అర్థ సూత్రం'ను అభివృద్ధి చేసింది. ఈ నివేదిక ఒక వ్యక్తి యొక్క వేద జన్మ చార్ట్‌ను విశ్లేషించి, సంపద యోగాలు, అనుకూలమైన ఆర్థిక కాలాలు, వృత్తి మరియు ఆదాయ సామర్థ్యంపై వ్యక్తిగత అంతర్దృష్టులను అందిస్తుంది. దీనితో పాటుగా, ప్రత్యేకమైన పరిహారాలు మరియు మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది. తద్వారా, ౠ× ద్వారా సంక్లిష్టమైన జ్యోతిష్య వివరణలను సరళంగా మరియు సులభంగా అందుబాటులోకి తెస్తుంది.


ఈ ప్రారంభోత్సవం సందర్భంగా మెలూహా వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయిన విక్రమ్ లాభే మాట్లాడుతూ, "శతాబ్దాలుగా, వేద జ్యోతిష్యం ప్రజలకు వారి జీవితంలోని సంపద, వృత్తి మరియు శ్రేయస్సు వంటి వివిధ అంశాలను అర్థం చేసుకోవడంలో సహాయపడింది. ఈ సంప్రదాయంలో అత్యంత ప్రసిద్ధి చెందిన వ్యక్తులలో ఒకరు ప్రఖ్యాత జ్యోతిష్కుడు వరాహమిహిరుడు. ఈయన విక్రమాదిత్య మహారాజు ఆస్థానంలోని నవరత్నాలలో ఒకరు. పరిపాలన మరియు శ్రేయస్సుకు సంబంధించిన విషయాలపై ఈయనను సంప్రదించేవారని చెబుతారు. మెలూహాలో, సాంకేతికత ఈ శాశ్వతమైన జ్ఞానాన్ని మెరుగుపరచాలి కానీ దాని స్థానాన్ని భర్తీ చేయకూడదని మేము నమ్ముతాము. 5,000 సంవత్సరాలకు పైగా ఉన్న వేద జ్ఞానం నుండి ప్రేరణ పొంది, 'అర్థ సూత్రం' వేద జ్యోతిష్యం యొక్క లోతును ఏఐ (ౠ×)తో మిళితం చేసి, నేటి తరానికి వ్యక్తిగతీకరించిన సంపద అంతర్దృష్టులను మరింత అందుబాటులోకి మరియు సందర్భోచితంగా అందిస్తుంది. ఇది కేవలం ఒక జ్యోతిష్య నివేదిక కంటే ఎక్కువ, ఇది ఒక వ్యక్తిగతీకరించిన ఆర్థిక మార్గదర్శిగా పనిచేస్తుంది. ఇది వ్యక్తులు తమ సంపద బలాలను గుర్తించడానికి, సంభావ్య ఆదాయ అవకాశాలను వెలికితీయడానికి, ఆర్థిక సరళిని అర్థం చేసుకోవడానికి మరియు వారి సంపద ప్రయాణంలో మరింత స్పష్టతతో ముందుకు సాగడానికి సహాయపడుతుంది, అదే సమయంలో ఈ అనుభవానికి జ్యోతిష్యాన్ని కేంద్రంగా ఉంచుతుంది." అని అన్నారు.

బాధ్యతాయుతమైన సాంకేతికత ద్వారా ప్రామాణికమైన జ్యోతిష్య మార్గదర్శకత్వాన్ని మరింత సులభతరం చేయాలనే మెలూహా యొక్క విస్తృత దృక్పథాన్ని అర్థ సూత్రం ప్రతిబింబిస్తుంది. నిపుణులైన జ్యోతిష్య సూత్రాలను AI-ఆధారిత వ్యక్తిగతీకరణతో కలపడం ద్వారా, ఈ ప్లాట్‌ఫారమ్ సంక్లిష్టమైన జ్యోతిష్య వివరణలను సులభతరం చేస్తూనే ఉంది. ఇది వినియోగదారులు జ్యోతిష్య శాస్త్రం యొక్క శాశ్వతమైన జ్ఞానానికి కట్టుబడి ఉంటూనే, జీవితంలోని వివిధ అంశాలలో మరింత సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా వీలు కల్పిస్తుందని తెలిపారు.

మెలూహా గురించి

మెలూహా అనేది ఒక AI-ఆధారిత జీవిత మార్గదర్శక ప్లాట్‌ఫారమ్. ఇది సంబంధాలు, వృత్తి, వ్యక్తిగత ఎదుగుదల మరియు సంపద వంటి అంశాలలో వ్యక్తిగతీకరించిన అంతర్దృష్టులను అందించడానికి, కృత్రిమ మేధస్సును సాంప్రదాయ జ్ఞానంతో మిళితం చేస్తుంది. 190 దేశాలలో 3 మిలియన్లకు పైగా వినియోగదారులకు సేవలు అందిస్తున్న మెలూహా, వ్యక్తులు మరింత సమాచారంతో కూడిన జీవిత నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడటానికి రూపొందించిన ౠ×-ఆధారిత మార్గదర్శక పరిష్కారాలను నిర్మిస్తోంది.

# రాట్నం తిరగనంటుంది





మానవాళికి వస్త్రమై మర్యాదను అల్లిన చేతులవి...
మట్టి వాసనలో మమకారాన్ని నేసిన మనసులవి...
దేశమనే దేహానికి స్వదేశీ అనే శ్వాసను అందించిన చేనేత రాట్నమే నేడు...
"తిరగనంటుంది..."
నేతలు రాట్నం తిప్పిన ప్రతిసారి బానిస సంకెళ్లపై స్వేచ్ఛా శంఖం మోగేది. ప్రతి నూలు పోగులో స్వరాజ్య స్వప్నం మొలకెత్తేది. ప్రతి ఖాదీ వస్త్రంలో భారతమాత గుండె చప్పుడు వినిపించేది.
విదేశీ వస్త్రాలను వెలిగే మంటల్లో విసిరేసి, స్వదేశీ దీపాన్ని వెలిగించిన విప్లవ జ్యోతి... ఆ చేనేత రాట్నమే కదా!
నేతన్న చెమట చుక్కలుదేశభక్తి గీతాలయ్యాయి...నూలు పోగులు జాతీయ పతాకపు రంగులయ్యాయి...
మగ్గం శబ్దమే స్వాతంత్ర్య రణభేరిగా మారింది.
కానీ నేడు...
దేశం కోసం తమ జీవితాలనే నూలుపోగులుగా అర్పించిన
ఆ చేనేత త్యాగాలను కాలమే మడతపెట్టేసిందని... అందుకే రాట్నం తిరగనంటుంది.
ఖాదీ వస్త్రాలు తొడిగే నేతలపై నేతన్న కన్నీటి బరువు కనిపించడం లేదని... అందుకే రాట్నం తిరగనంటుంది.
జాతీయ పండుగల రోజు మాత్రమే ఖాదీని గౌరవించి, మిగిలిన రోజుల్లో నేతన్నను మరచిపోయే నకిలీ దేశభక్తిని చూసి...
అందుకే రాట్నం తిరగనంటుంది.

కవి, రచయిత
కోట దామోదర్
మొబైల్ 9391480475

# సచివాలయంలో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు



హైదరాబాద్ ఆగస్ట్ 6;: తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ప్రాంగణంలోని నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.

మహిళా ఉద్యోగులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ సచివాలయం ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా సచివాలయ సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బోనాల పండుగ రాష్ట్ర ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.



# ఓటు హక్కుపై నిర్లక్ష్యం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో ప్రజల భాగస్వామ్యం పెరగాల

(హెచ్.ప్రతాప్)

తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఆందోళనకర పరిస్థితి నెలకొంది. భారత ఎన్నికల సంఘం ఇప్పటికే రెండు సార్లు గడువును పొడిగించినప్పటికీ, ఇంకా 75 లక్షలకు పైగా ఓటర్లు తమ ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించలేదు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలోనే పెండింగ్ దరఖాస్తులు ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఆగస్టు 10 వరకు చివరి గడువు ఉన్నప్పటికీ, ప్రజల స్పందన ఆశించిన స్థాయిలో లేదని ఎన్నికల అధికారులు వెల్లడిస్తున్నారు.

ఓటు హక్కు కేవలం ఒక హక్కు మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది. ఓటరు జాబితాలో పేరు సక్రమంగా ఉండాలంటే ఎన్నికల సంఘం చేపట్టే సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలి. ఫారాలు సమర్పించకపోతే భవిష్యత్తులో ఓటు హక్కు వినియోగంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేయడం వ్యక్తిగతంగానే కాదు, ప్రజాస్వామ్యపరంగానూ నష్టదాయకం.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి వంటి వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు, విద్య, వలసలు, నివాస మార్పులు ఎక్కువగా ఉండటంతో ఓటర్ల వివరాల్లో మార్పులు సహజం. అయితే సమయం లేకపోవడం, అవగాహన కొరత, ప్రభుత్వ ప్రక్రియలపై ఆసక్తి తగ్గడం వంటి కారణాలతో అనేక మంది ఫారాలను సమర్పించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన వలసదారులు తమ ఓటును కొనసాగించాలా వద్దా అనే సందిగ్ధంలో కూడా ఉన్నట్లు సమాచారం.

ఈ పరిస్థితిని మార్చాలంటే ఎన్నికల సంఘం ప్రచారాన్ని మరింత విస్తరించాలి. సామాజిక మాధ్యమాలు, టెలివిజన్, రేడియో, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, అపార్ట్‌మెంట్ సంక్షేమ సంఘాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలి. యువతను, మొదటిసారి ఓటు వేయబోయే వారిని ప్రత్యేకంగా చైతన్యపరచాలి. రాజకీయ పార్టీలు కూడా విమర్శలకు పరిమితం కాకుండా ప్రజలను నమోదు ప్రక్రియలో భాగస్వాములను చేయాలి.

ఖచ్చితమైన ఓటరు జాబితా స్వేచ్ఛాయుత ఎన్నికలకు ప్రాణాధారం. ప్రతి అర్హుడికి ఓటు హక్కు లభించడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించడం కూడా అంతే అవసరం. ఎన్నికల సంఘం గడువును పొడిగించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ వివరాలను ధృవీకరించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలి.

# ఉద్యమ స్ఫూర్తిని జనంలో రగిలించిన గొప్ప మేధావి జయశంకర్ సార్ కవిత



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా జీవితం మొత్తం అంకితభావంతో పని చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొనియాడారు. జయశంకర్ సార్ జయంతి నేపథ్యంలో అయనకు నివాళులర్పించారు. కవిత మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను నిరంతరం ప్రశ్నిస్తూ, తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెప్పేవారు. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో తమను తాము పాలించుకోవాలని పరితపించేవారు. ఆ క్రమంలోనే ఎల్లప్పుడూ ఉద్యమ స్ఫూర్తిని జనంలో రగిలించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులని అన్నారు.

సాధించిన తెలంగాణలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కాలని, సామాజిక తెలంగాణ కావాలన్న వారి ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సామాజిక తెలంగాణ సాధనకై తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాడుతుందని అన్నారు.

# గచ్చిబౌలి స్టేడియాన్ని సందర్శించిన అమెరికా కాన్సులేట్ ప్రతినిధులు



హైదరాబాద్, ఆగస్టు 6: అమెరికా కాన్సులేట్ ప్రతినిధులు గురువారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (ఎస్ఏటీజీ)ను సందర్శించి, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, కార్యక్రమాలపై అధికారులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్, తెలంగాణ క్రీడా విధానం, గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ




స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలు, ప్రతిభా గుర్తింపు కార్యక్రమాలు, క్రీడాకారుల అభివృద్ధి కార్యాచరణ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా మౌలిక వసతుల కల్పన, ఆధునిక శిక్షణా సౌకర్యాలు, అలాగే రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అమలు చేస్తున్న కార్యాచరణను అమెరికా కాన్సులేట్ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో సమగ్ర క్రీడా పర్యావరణ వ్యవస్థ (రాజూశీతీం జుషశీంఎర్వఎ) ఏర్పాటుకు ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో పరస్పర సహకారంతో క్రీడా అభివృద్ధి, క్రీడాకారుల సామర్థ్య వృద్ధి, అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాల కల్పనకు అవసరమైన సహకారం అందించేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.

సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగగా, క్రీడా రంగంలో ద్వైపాక్షిక సహకార అవకాశాలను మరింత విస్తరించడం, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం ద్వారా తెలంగాణలో క్రీడా అభివృద్ధికి తోడ్పడే అంశాలపై ఇరుపక్షాలు అభిప్రాయాలు పంచుకున్నాయి.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ కు ఘన నివాళులు

## చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజాబలం:**తెలంగాణ సిద్ధాంతకర్త మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా వైరా మున్సిపాలిటీలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ మురళి కృష్ణ కమిషన్ రామచంద్ర రావు చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించి స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం, మార్గదర్శకత్వం, త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు., మొక్కవోని దీక్ష, సాహసోపేత పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ జీవితం ఒక వ్యక్తి ఎంతటి మార్పుకు కారణం కావచ్చు నిరూపించే మహోన్నత ఉదాహరణని అన్నారు తెలంగాణ చరిత్రలో ఆయన స్థానం శాశ్వతమని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత



బలం మార్గదర్శకత్వం త్యాగం చి రస్మరణీయమని పేర్కొన్నారుతెలంగాణగౌరవాన్ని,సామాజికరాజకీయ అస్తిత్వాన్ని, స్వాభిమానాన్నిపరిరక్షించుకోవడమే ప్రొఫెసర్ జయశంకర్‌కు మనం అందించే నిజమైన ఘన నివాళి అని డాక్టర్ కాపర్ చంద్రకళ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుధీర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పట్టుబడిన 696 కేజీల గంజాయి దగ్ధం.



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 6 ప్రజాబలం:**తల్లాడ మండలం గోపాలపేట గ్రామ సమీపంలో ఉన్న ఏ డబ్ల్యూ ఏం కన్సల్టింగ్ కేంద్రంలో గురువారం ఎక్సైజ్ పోలీసులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుకున్న 696 కేజీల పట్టుబడ్డ గంజాయిని ఎక్సైజ్ పోలీసులు దహనం చేశారు.సుమారుగా దీని విలువ 1 కోటి 40 లక్షల విలువ చేస్తుంది అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో డి పి ఈ వో శ్రీనివాస రెడ్డి, సి ఐ ప్రసాద్, సి ఐ రాజు, సీతారామ రాజు ఎస్ ఐ, జయ శ్రీ సి ఐ, భద్రాద్రి కొత్తగూడెం అధికారులు పలువురు పాల్గొన్నారు.

### బంజారా హిల్స్ లో బేవరేజ్ బార్ ప్రారంభం

హైదరాబాద్ చల్లటి రుచికరమైన కోల్డ్ కాఫీ ప్రియుల కోసం మరో కొత్త కేఫే స్టైల్... బేవరేజ్ బార్ అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ బంజారాహిల్స్ మనం చాక్లెట్ ఖార్ఖానాలో బేవరేజ్ బార్ ను ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు . 14 రకాల చాక్లెట్ ఫ్లేవర్స్ తో కోల్డ్ ,హాట్, షేక్స్ తయారు చేసి అందిస్తున్నట్లు తెలిపారు . మనం తాగే పానీయాన్ని మనమే డిజైన్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు .

# ప్రజల సంక్షేమం కోసమే కృషి చేస్తాం

**20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు**

**కోటి రూపాయల నిధులతో 20వ వార్డుకు కొత్త పనులు**

**బీసీ కాలనీలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు కొలతల పరిశీలన**

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజాబలం:**వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో అభివృద్ధి పనులు వేగం మొదలు..

స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.1 కోటి మంజూరుకాగా, ఆ నిధులతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో 20వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదిత డ్రైనేజీ నిర్మాణ ప్రాంతాలను పరిశీలించి, అవసరమైన కొలతలను సేకరించారు. పనులు నాణ్యతతో, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా 20వార్డ్ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఆయన చొరవతో 20 వార్డుకు రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయని,



వాటితో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు.

అలాగే వార్డును పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్ది అన్ని మౌలిక సదుపాయాలతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా 20వ వార్డుకు అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు కేటాయించిన అందుకు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ కి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కు 20వార్డ్ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో

పువ్వాళ్ళ రాము,సుతకాని ప్రేమ్ చంద్, యడ్ల పృథ్వి,సుతకాని శ్రీకాంత్ ,జంపన్న, రాకేష్, గురవయ్య, మంగయ్య , సుమన్,మోషే, కళ్యాణ్ రాజారావు, చార్లెస్, లవ్ కుమార్, ముస్తఫా ఇతర నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజాబలం:**తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన ఉద్యమ మేధావి, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని అన్నారు. ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజం పట్ల బాధ్యత, నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.

ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా జిల్లా పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఇస్లావత్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు పోలీసు సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

# జీతాల కోతపై ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనకు దిగిన

## జీవోను వెంటనే రద్దు చేసి మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్

.ఇబ్రహీంపట్నం, ఆగస్టు 6: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల జీతాలను తగ్గించే విధంగా తీసుకొచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్మికులు గురువారం విధులకు హాజరు కాకుండా మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన జీవో కారణంగా ఈ నెల తమ జీతాల్లో సుమారు రూ.4 వేల వరకు కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని, ఇప్పుడు జీతాల్లో కోత విధించడం తమపై మరింత ఆర్థిక భారం మోపినట్లైందన్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ, వాన తేడా లేకుండా ప్రజలకు పారిశుద్ధ్య సేవలు అందిస్తున్నప్పటికీ తమ శ్రమకు తగిన గౌరవం, భద్రత లభించడం లేదని కార్మికులు వాపోయారు. తమను కాంట్రాక్ట్ కార్మికులుగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెలా సమయానికి పూర్తి జీతం, ఈపీఎఫ్, ఈఎస్ఐ, వైద్య సదుపాయాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీతాల కోతకు సంబంధించిన జీవోను వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని మున్సిపల్ కార్మికులు కోరారు.

# రేపల్లెలో ఉద్రిక్తత

రేపల్లె డీఎస్సీ స్కామ్కు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రేపల్లె సెంటర్లో పీటా మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షను పోలీసులు అడ్డుకోవడంతో వైసీపీ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగి రేపల్లెలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే మాణిక్ రావు




**జహీరాబాద్, ఆగస్టు 6 ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను భావితరాలకు చేరవేసి, వాటి సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన త్యాగాలు, ఉద్యమానికి అందించిన సిద్ధాంతపరమైన బలం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ సమాజం ఆయన సేవలను ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. యువత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ యూనుస్, కమిషనర్ ప్రభాకర్, కౌన్సిలర్లు, సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో వంశీ



కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దశరథ్ సిబ్బందితో కలిసి జయశంకర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# సింగూరు ప్రాజెక్టు నాడు కలకల నేడు వెలవెల బోసిపోతున్న సింగూరు ప్రాజెక్ట్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 06 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న ఏకైక బహులార్థక ప్రాజెక్టు సింగూరు,అలాంటి సింగూరు ప్రాజెక్టు, ఇప్పుడు వేలవేలబోతోంది, పాలకుల నిర్లక్ష్యం అధికారుల అలసత్వంతో సింగూరు ప్రాజెక్టులో నీళ్లు లేక,, బీటలు పారే స్థాయికి చేరుకుంటుంది, గత 20 రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నప్పటికీ, సింగూరు ప్రాజెక్టులోకి అడపాదడప నీరు వస్తుంది కానీ, జంట నగరాలకు, పుల్కల్, అందోల్,జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, తదితర ప్రాంతాలకు తాగునీటి కోసం, అంతకన్నా ఎక్కువ నీరు విడుదల చేయాల్సి వస్తుంది, ఇటీవల ప్రాజెక్టు గేట్ల ద్వారా, మూడుసార్లు 0.1టిఎంసిల నీటిని దిగువకు తాగునీటి కోసం వదిలిపెట్టారు, దీంతో ప్రస్తుతం సింగూర్ ప్రాజెక్టులో 523-600. మీటర్లు అంటే 4.168, టీఎంసీల నీరు ఉంది, ప్రతిరోజు 380, క్యూసెక్కుల నీరు త్రాగు కోసం సరఫరా చేస్తున్నారు, కానీ గత సంవత్సరం ఇదే తేదినాడు, ప్రాజెక్టులో 20.729, టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 29.917, అంటే ఇంకా 9, టీఎంసీల నీరు తక్కువ.. గత సంవత్సరం ప్రాజెక్టు జలకలతో పర్యాటకుల తాకిడి ఉంటే, ఇప్పుడు ప్రాజెక్టు అడుగంటి పోతోంది, ప్రాజెక్టు మరమ్మత్తు కారణంగా అధికారులు ఉన్న నీరు ఖాళీ చేస్తున్నారు.....



# హరీష్‌రావుపై వ్యాఖ్యలు దారుణం

## కాంగ్రెస్ నేతల ఆరోపణలు అవివేకానికి నిదర్శనం: ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 6 ప్రజాబలం ప్రతినిధి:** మాజీ మంత్రి హరీష్‌రావుపై పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తీవ్రంగా ఖండించారు. గురువారం జహీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్‌రావుపై కాంగ్రెస్ నాయకులు క్షుద్రపూజలు చేశారంటూ నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ప్రపంచం ముందుకు సాగుతున్న ఈ కాలంలో క్షుద్రపూజల పేరుతో ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి ఆధారరహిత ఆరోపణలు చేస్తోందని ఆరోపించారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే కాంగ్రెస్ నేతలు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం రాజకీయ ఆరోపణలతో కాలక్షేపం చేయడం తగదని ఎమ్మెల్యే మాణిక్‌రావు హితవు పలికారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్నారని, తగిన సమయంలో ప్రజలే సమాధానం చెబుతారని ఆయన పేర్కొన్నారు.



# విద్యార్థులకు 25 వేల విలువైన విద్యా సామగ్రి పంపిణీ



**సత్తుపల్లి ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 06:** విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనిస్తూ పొంగులేటి రాఘవరెడ్డి స్వరాజ్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.25 వేల విలువైన విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ట్రస్ట్ ప్రతినిధి శ్రీమతి పొంగులేటి మాధురి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, రైటింగ్ ప్యాడ్లు, టేబుల్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, చూచిరాత పుస్తకాలు, కలర్ పెన్సిల్స్, క్లాస్‌మేట్ నోటుబుక్స్ తదితర సామగ్రిని అందజేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఎన్. రాజేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపడంతో పాటు ఇంటి వద్ద కూడా చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాల, తల్లిదండ్రులు, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఇటీవల పాఠశాలకు డెస్క్-బెంచీలు అందించిన ఎంఈఓ ఎన్. రాజేశ్వరరావును ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఏ ఏ పీ సి చైర్మన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమానికి సహకరించిన పొంగులేటి రాఘవరెడ్డి స్వరాజ్యం చారిటబుల్ ట్రస్ట్, శ్రీమతి పొంగులేటి మాధురి మరియు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిగెట్ ఫలితాల్లో ఆటో డ్రైవర్ బిడ్డకు స్టేట్ థర్డ్ ర్యాంక్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 06 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** సిపిగేట్ ఫలితాల్లో గురుకుల విద్యార్థిని, గుజ్జరి అనూష,ప్రతిభ చాటింది, పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన, సిపిగెట్ (ఎం ఎస్ సి ) జువాలజీలో రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంకు సాధించింది, పుల్కల్ మండలం పెద్దరెడ్డిపేటకు చెందిన, ఆటోడ్రైవర్ నర్సింలు, కుమార్తె అనూష, ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల్లో చదువుకుని, ఈ ఘనత సాధించింది, ఈమె విజయాన్ని అధ్యాపకులు, గ్రామస్తులు, అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.......

# ఆర్వో ప్లాంట్‌ను వెంటనే ప్రారంభించాలి

## సింగరేణి నిధుల దుర్వినియోగంపై విచారణకు బీజేపీ డిమాండ్



**సత్తుపల్లి , ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 06:** సత్తుపల్లి రూరల్ మండలం కిష్టారం గ్రామంలో సింగరేణి సేఫ్ నిధులతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను గుత్తేదారులకు పూర్తి బిల్లులు చెల్లించినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభించకపోవడం వల్ల గ్రామ ప్రజలు కలుషిత నీటిని తాగాల్సిన పరిస్థితి నెలకొందని బీజేపీ నాయకులు ఆరోపించారు.

గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ణి వీరంరాజు, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్‌రావు ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించారు. వెంటనే ప్లాంట్‌ను ప్రారంభించి గ్రామ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ చల్లడం, దోమల మందు పిచికారీ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఫోన్‌లో కోరగా, తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సింగరేణి సేఫ్, డీఎంఎఫ్‌టీఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేస్తే గ్రామస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మేరుగు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# గనుల శాఖ సర్వేయర్‌కు ఏసీబీ వల.. రూ.5 లక్షల లంచం తీసుకుంటూ పట్టివేత

అనకాపల్లి గనులు మరియు భూగర్భ శాఖ (మైన్స్ అండ్ జియాలజీ) కార్యాలయంలో మైనింగ్ సర్వేయర్ అంబేద్కర్ మురళిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం రూ.5 లక్షల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ క్వారీకి సంబంధించిన సర్వే నివేదిక మంజూరు చేసేందుకు రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగా అడ్వాన్స్‌గా రూ.5 లక్షలు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఉచ్చుపన్ని అదుపులోకి తీసుకున్నారు. కాగా, అంబేద్కర్ మురళిపై గతంలో కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయి. 2018లో విశాఖపట్నంలో రూ.50 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ కేసు నమోదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం నమోదైన కేసుతో ఇది ఆయనపై రెండో ఏసీబీ కేసుగా నిలిచింది. ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తూ దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

# భవాని మందిర్ రోడ్ విస్తరణకు అడుగులు

## ఆస్తి యజమానులకు మున్సిపల్ అధికారుల నోటీసులు

## ప్రజాహితంలో సహకరించాలని కమిషనర్ ప్రభాకర్ విజ్ఞప్తి

**జహీరాబాద్, ఆగస్టు 6 ప్రజాబలం ప్రతినిధి:** పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు భవాని మందిర్ రోడ్ విస్తరణ పనులను మున్సిపాలిటీ వేగవంతం చేసింది. ఆమోదిత మున్సిపల్ మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా గురువారం మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది రహదారి వెంట ఉన్న ఆస్తులను పరిశీలించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేశారు.



కమిషనర్ జి. ప్రభాకర్ మాట్లాడుతూ, పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న ఈ పనులకు ఆస్తి యజమానులందరూ సహకరించాలని కోరారు. నోటీసుల్లో పేర్కొన్న సూచనలను పాటించి స్వచ్ఛందంగా సహకరిస్తే పనులు సకాలంలో పూర్తవుతాయని తెలిపారు. రహదారి విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

# కూకట్పల్లి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 06:** తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా, 248వ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లోని వడపల్లి ఎన్‌క్లేవ్ ఎదురుగా ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించాము. ఈ కార్యక్రమంలో జయశంకర్ సార్ విగ్రహ స్థాపకులు, చైర్మన్ కొమ్మగల్ల మోజెస్, విట్టల్, మహేష్, శ్రీధర్, శ్రీధర్ రెడ్డి, తలారి రాజు, మధు, పంతుల మల్లయ్య,రాజశేఖర్, బాబు, ఆంజనేయులు, శ్రీనివాస్, కొండాల్రవు, సిద్ధేశ్వర్, శ్రీనివాస్, ఎశ్వంత్, రాధిక, అనిత, గోపి ఎత్తరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా చిన్నా, పెద్దా అందరం కలిసి జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశాము.

అనంతరం 248వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించాము. ఈ కార్యక్రమంలో గొట్టుముకాల భాస్కర్ రావు , తెలంగాణ ఉద్యమకారుడు మాచర్ల భద్రయ్య, 248వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోదరీ సోదరులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# కోహిర్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

## నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ అశోక్



**జహీరాబాద్, ఆగస్టు 6 ప్రజా బలం ప్రతినిధి:** ప్రొఫ్రెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన మహానియుడని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన సిద్ధాంతపరంగా బలమైన పునాది వేశారని, ఆయన ఆలోచనలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు జయశంకర్ ఆశయాలే దిక్సూచి:

## అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఆగస్టు 6:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.

ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధనకు ఆచార్య జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవలో అంకితభావంతో పనిచేయడమే ఆ మహనీయుడికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవజాత శిశువుకు తల్లిపాలే అమృతం లాంటిది...

## పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు ఇవ్వాలి....

## సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి

**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:** శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, పుట్టిన తొలిగంటలోనే తల్లిపాలను ప్రారంభించడం ద్వారా శిశువు ఆరోగ్యానికి ఉత్తమమైన పునాది వేయవచ్చని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ, డాక్టర్ సౌమ్య, డాక్టర్ శిరీష






లు మాట్లాడారు. పుట్టిన వెంటనే తల్లి శిశువుకు ఇచ్చే ముర్రుపాలు శిశువుకు తొలి టీకాలా పనిచేస్తాయని, ఇందులో ఉండే ఇమ్యూనోగ్లోబులిన్లు, లాక్టోఫెరిన్,విటమిన్ ఏ, విటమిన్‌ఈ,జింక్ తదితర పోషకాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. శిశువుకు తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువులో విరేచనాలు, న్యూమోనియా,ఇతర ఇన్ఫెక్షన్లు తగ్గడంతో పాటు మెదడు ఎదుగుదల మెరుగుపడుతుందని, అలర్జీలు,ఊబకాయం, మధుమేహం,రక్తపోటు వంటి సమస్యల ప్రమాదం కూడా తగ్గుతుందని తెలిపారు. తల్లి,శిశువు మధ్య భావోద్వేగ బంధం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు కుడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వారు తెలిపారు. రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ల ప్రమాదం తగ్గడంతో పాటు ప్రసవానంతర రక్తస్రావం తగ్గుతుందని, గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకుంటుందని వివరించారు. మధుమేహం,అధిక బరువు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తగ్గే అవకాశ ముందనిచెప్పారు. అంతేకాకుండా తాత్కాలిక కుటుంబనియంత్రణ పద్ధతిగా కూడా తల్లిపాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ సభ్యులు పాల్గొని బాలింతలకు టిఫిన్ బాక్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. అనంతరం బాలింతలకు, గర్భిణీలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, డాక్టర్ సమీరా డాక్టర్ మణి,డాక్టర్ సుదీప్తి,నర్సింగ్ అధికారులు మీడ్ వైఫరీలు రూప,ప్రసన్న, సువేద ,సంగీత,సరళ, [illegible] రాధ,పరిమళ,రేణుక,ఏం.ఆనంద్, క్లాస్మేట్ క్లబ్ సభ్యులు చిగుళ్లపల్లి రమణ కుమార్, మార్కెట్ కమిటీ సభ్యురాలు సుహాసిని, మహేశ్ , హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి,ఆరోగ్య సిబ్బంది, గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి వరం..

## జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం




**వేములవాడ, ఆగస్టు 6 (ప్రజాబలం ప్రతినిధి):** శిశువుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు తల్లిపాలే బలమైన పునాది అని, బిడ్డ జన్మించిన తొలి ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే అందించాలని 11వ వార్డు కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.

వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు భవానీనగర్‌లో జాతీయ తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీలకు తల్లిపాల ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన ఆహారమని అన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు అందించడం అత్యంత అవసరమని, అవే బిడ్డకు తొలి టీకా వంటివని పేర్కొన్నారు. తల్లిపాలలోని పోషకాలు శిశువుకు అవసరమైన సంపూర్ణ పోషణను అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించి అనేక అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయని వివరించారు.




తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని, తల్లిపాలు ఇవ్వడం ద్వారా తల్లుల్లో పలు ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశముందని తెలిపారు. ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి బాలింతలకు తగిన సహకారం అందించాలని సూచించారు.

అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మీనాక్షి, ఆశా వర్కర్లు జయశీల, ఉమా, బాలింతలు, గర్భిణీలు, స్థానిక మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. తల్లిపాలపై అవగాహన కల్పిస్తూ మహిళలకు పలు సూచనలు అందించారు.

# భూముల రీసర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## రెవెన్యూ శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ఆగస్టు-6, ప్రజాబలం ప్రతినిధి :** భూముల రీ సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములతో కలిసి రెవెన్యూ శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న భూ పునఃసర్వే కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పునఃసర్వే పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రతి లైసెన్స్‌డ్ రీ-సర్వేయర్ కనీసం 45 ఎకరాల భూ పునఃసర్వే పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని, పనుల్లో నాణ్యతతో పాటు వేగాన్ని కూడా పాటించాలని తెలిపారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు బి. గంగయ్య, సురేష్, తహసీల్దార్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో మాలసంఘం



**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు -6, ప్రజాబలం ప్రతినిధి :** మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధం గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివలర్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాల మధు, కార్పొరేషన్ అధ్యక్షులు సోగాల వెంకటి, ప్రధాన కార్యదర్శి మట్రి ఐలయ్య ఆధ్వర్యంలో కార్యక్రమంలో జరిగింది, వక్తలు మాట్లాడుతూ గద్దర్ పీడిత, అనగారిన ప్రజల కోసం, వారి హక్కుల కోసం అహర్నిశలు కృషి చేశారు, గత ప్రభుత్వాలు అనేక రకమైన ఇబ్బందులకు గురి చేసిన ప్రజల కోసం నా జీవితం అంకితం చేశారు, ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి, సమన్వయకర్త నంది నరేష్, యువజన సంఘం అధ్యక్షుడు కొండా సురేష్, యుగంధర్,ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి, పిట్టల వెంకటి, నూకల మొండి, ఎరుకల లింగమూర్తి, ఎరుకల లక్ష్మణ్ రావు, బొమ్మక రాజేష్, మేకల సదానందం, నంది నాగేశ్వరరావు, కంటే పెద్దలు, దాసరి కృష్ణయ్య, అందుగుల లింగయ్య, శ్రీనివాస్, ప్రకాష్, వీరితోపాటు మాల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబీవీ నీ సందర్శించిన విద్యార్థులకు వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసినమండల విద్యాధికారి బి అశోక్





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 6(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లిమండల విద్య అధికారి అశోక్ కేజీబీవీ స్కూల్స్ ను సందర్శించడం జరిగింది అక్కడ ఉన్న విద్యార్థుల ల తో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అన్ని తెలుసుకున్నారు విద్యార్థుల యొక్క నోట్స్ బుక్స్ చూడడం జరిగింది అలాగే కిచెన్ రూమ్ చూడడం జరిగింది వంటవండేవారు పిల్లలు తినక ముందే మీరు తినలే అన్ని వంటావారికి చెప్పడం జరిగింది విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరిగింది ఎస్ ఓ స్వప్న గారి తో పిల్లలను మంచిగా చూసుకోవాలి అన్ని చెప్పడం అలాగే విద్యార్థులకు భోజనాలు వడ్డించి విద్యార్థులతో కలిసి ఎంతో ఆప్యాయంగా సంతోషంగా విద్యార్థులతో కలిసిభోజనం స్వీకరించిన మండల విద్యాధికారి బి అశోక్ అలాగే సి ఆర్ టీ లతో మాట్లాడడం జరిగింది మండల విద్యాధికారి వెంట సి ఆర్ పి మల్లేశం ఉన్నారు

## దేశ సంపదను అంబానీ, ఆదానీలకు కట్టబెడుతున్న మోడీ సిపిఐ

హైదరాబాద్ దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొడుతూ... దేశసంపదను అంబానీ , అదానీ లకు కట్టబెడుతున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నరసింహ ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు 9 రోజుల పాటు పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. హైదరాబాద్ బషీర్ బాగ్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఈటీ నరసింహ మాట్లాడుతూ... కేంద్ర బిజెపి ప్రభుత్వం పరీక్షలను కూడా సమర్థవంతంగా నిర్వహించలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. నీట్ పరీక్ష వైఫల్యానికి నిరసనగా విద్యార్థులు ఆందోళన చేపడితే వారిపై కూడా అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. గత 12 ఏళ్లుగా దేశంలో అన్ని వర్గాల ప్రజలను ప్రధాని మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ 9 రోజుల పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ , వారిని చైతన్యం చేస్తామన్నారు. సెప్టెంబర్ 1న ఢిల్లీ లో వేలాది మందితో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఈటీ నరసింహ స్పష్టం చేశారు.

# తెలంగాణ ఫిజియోథెరపిస్టు ఐశ్వర్యరాణికి అరుదైన అవకాశం

## నెలకు రూ.3.5 లక్షల ప్రారంభ వేతనంతో జర్మనీలో ఉద్యోగం టామ్‌కామ్ ఆధ్వర్యంలో జర్మన్ భాషలో బీ2 స్థాయి వరకు శిక్షణ నియామక పత్రం అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

పట్టుదలతో నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, విదేశీ భాషపై పట్టు సాధిస్తే అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలంగాణ యువ ఫిజియోథెరపిస్టు పి.ఐశ్వర్యరాణి నిరూపించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) సహకారంతో జర్మనీలో ఫిజియోథెరపిస్టుగా ఉద్యోగం సాధించారు. నెలకు రూ.3.5 లక్షల ప్రారంభ వేతనంతో ఆమె అక్కడ విధుల్లో చేరనున్నారు.విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో ఐశ్వర్యరాణి టామ్‌కామ్‌ను సంప్రదించారు. జర్మనీలో వైద్య, ఆరోగ్య రంగాల్లో ఉన్న ఉపాధి అవకాశాలకు అనుగుణంగా టామ్‌కామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్మన్ భాష శిక్షణలో చేరారు. క్రమంగా వివిధ స్థాయిలను పూర్తి చేస్తూ బీ2 స్థాయి వరకు జర్మన్ భాషలో శిక్షణ పొందారు. భాషా నైపుణ్యంతో పాటు ఉద్యోగానికి అవసరమైన ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేసి జర్మనీలో ఉద్యోగ అవకాశాన్ని దక్కించుకున్నారు.



ఈ సందర్భంగా శక్తి ( కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీలు) మరియు గనుల శాఖ మంత్రి డా.జి.వివేక్ వెంకటస్వామి ఐశ్వర్యరాణికి నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. విదేశాల్లో ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

తెలంగాణ యువతకు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విదేశాల్లో వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులకు మంచి డిమాండ్ ఉందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. టామ్‌కామ్ ద్వారా నైపుణ్య శిక్షణతో పాటు విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తూ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నామని చెప్పారు.

విద్యార్హతలతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలు, విదేశీ భాషలపై పట్టు సాధిస్తే ప్రపంచవ్యాప్తంగా మంచి వేతనాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. జర్మనీతో పాటు ఇతర దేశాల్లోనూ వివిధ రంగాల్లో తెలంగాణ యువతకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఐశ్వర్యరాణి సాధించిన విజయం విదేశాల్లో కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే రాష్ట్ర యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.

ఐశ్వర్యరాణి జర్మనీలో నెలకు రూ.3.5 లక్షల ప్రారంభ వేతనంతో ఉద్యోగంలో చేరనున్నట్లు అధికారులు తెలిపారు. అక్కడ విధుల్లో చేరిన అనంతరం అవసరమైన వృత్తిపరమైన శిక్షణలను పూర్తి చేయాల్సి ఉంటుందని, వాటిని విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత ఆమె వేతనం మరింత పెరిగే అవకాశం ఉందని వివరించారు.

ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐఏఎస్ ఐశ్వర్యరాణిని అభినందించారు. అంతర్జాతీయ ఉద్యోగ విపణిలో వస్తున్న అవకాశాలను తెలంగాణ యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. టామ్‌కామ్ ద్వారా అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి, విదేశీ భాషల శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరైన శిక్షణ, ప్రణాళికతో ముందుకు సాగితే విదేశాల్లో మెరుగైన ఉద్యోగాలను సాధించవచ్చని పేర్కొన్నారు.

కార్యక్రమంలో టామ్‌కామ్ అధికారులు, ఐశ్వర్యరాణి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com